4th ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 08 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 66/ పేజీలు : 8 / వెల : రూ.5/-



అయిల్ కంపెనీలకు సర్కార్ షాక్..



## బంగాళాఖాతంలో అల్పపీడనం..

తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం

## నిరుద్యోగులకు తీపికబురు..

2

యూవర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్!

గత 12 ఏళ్లుగా కళ్లు కాయలు కట్టేటట్లు ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎట్టకేలకు అనుమతి లభించింది. ఈ మేరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ జీఓ21 కూడా జారీ..





మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసిన

## మంత్రి లోకేశ్

షోరూంలో ఉన్న పలు డిజైనర్ వస్త్రాలను పరిశీలించిన మంత్రి..

చేనేత వస్త్రాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు

**గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్స్ షోరూంను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు.**

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్స్ షోరూంను మంత్రి నారా లోకేశ్ ప్రారం భించారు.




షోరూంలో ఉన్న పలు డిజైనర్ వస్త్రాలను పరిశీలించిన మంత్రి.. మొదటగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేశారు. అనంతరం చేనేత వస్త్రాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు.

## అమరావతిలో... గ్లోబల్ మెడ్‌సిటీ

రాజధాని అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం

- రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం
- వైద్యం, ఆరోగ్యంపై మీడియా ఎదుట సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు
- కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్స్ సెంటర్ ఏర్పాటు చేశాం
- కొన్నిచోట్ల గుండెజబ్బులు, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, శ్వాసకోశ వ్యాధులు విస్తృతంగా పెరుగుతున్నాయి
- రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్‌టెన్షన్ అధికంగా కనిపిస్తోంది
- ఆహారపు అలవాట్ల వల్ల డయాబెటిస్ కొన్ని జిల్లాల్లో ఎక్కువగా ఉంది
- చాలా వ్యాధుల నివారణ కోసం మంచి ఆహారపు అలవాట్లు పాటించాల్సిందే...
- వంటనూనె కూడా రోజుకు 15 గ్రాములు చొప్పున నెలకు 2 లీటర్లు మాత్రమే వినియోగించాలి
- చక్కెర రోజుకు 25 గ్రాముల చొప్పున నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది
- ఇది సమతుల్యమైన డైట్‌గా గుర్తించి నియంత్రణ చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి
- ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే చాలా వరకు అనారోగ్య సమస్యలు దరిచేరే అవకాశం ఉండదు
- రోజుకు కనీసం అరగంట పాటు తేలికపాటి వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా..
- ప్రాణాయామం చేయాలని కూడా పిలుపు ఇస్తున్నా..ప్రపంచం అంతా ఇప్పుడు ప్రాణాయామాన్ని ప్రాక్టీస్ చేస్తోంది
- ఇటీవలే న్యూట్రిఫుల్ అనే యాప్ తయారు చేశాం... దానికి స్కోచ్ అవార్డు కూడా వచ్చింది...
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో



**అమరావతి:** రాజధాని అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వైద్యం, ఆరోగ్యంపై మీడియా ఎదుట సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధులపై సీఎం వివరాలు తెలిపారు. "కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్స్ సెంటర్ ఏర్పాటు చేశాం. కొన్నిచోట్ల గుండెజబ్బులు, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, శ్వాసకోశ వ్యాధులు విస్తృతంగా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్‌టెన్షన్ అధికంగా కనిపిస్తోంది. ఆహారపు అలవాట్ల వల్ల డయాబెటిస్ కొన్ని జిల్లాల్లో ఎక్కువగా ఉంది" అని సీఎం వివరించారు. "చాలా వ్యాధుల నివారణ కోసం మంచి ఆహారపు అలవాట్లు పాటించాల్సిందే. నలుగురు సభ్యులు కలిగిన సాధారణ కుటుంబం రోజుకు 4 గ్రాముల ఉప్పు చొప్పున నెలకు 600 గ్రాములనే తీసుకోవాలి. వంటనూనె కూడా రోజుకు 15 గ్రాములు చొప్పున నెలకు 2 లీటర్లు మాత్రమే వినియోగించాలి. చక్కెర రోజుకు 25 గ్రాముల చొప్పున నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. ఇది సమతుల్యమైన డైట్‌గా గుర్తించి

## రోడ్లకు నిధులు కోరితే 24 గంటల్లో... సీఎం మంజూరు చేశారు

అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది..నీడనిస్తుంది

- అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి శ్రీకారం
- పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన
- 'గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే..
- 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారు...
- అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి
- మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు
- గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాలి... ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలి
- గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశాం
- టెండర్లు కూడా పిలిచాం... వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయి...
- ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం
- స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తాం : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

2లో



**డుంబ్రిగుడ:** అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారు. ఆయనకు మన స్ఫూర్తి గా ధన్యవాదాలు చెబుతున్నాను. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాలి. ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలి. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500

## సారీ గయ్స్.. హెల్ప్ చేయలేకపోతున్నా..

మంత్రి లోకేశ్ ఆసక్తికర పోస్ట్

- కృష్ణా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్ఠ చర్యలు
- ఆ పోస్ట్‌ను మంత్రి నారా లోకేశ్ రీపోస్ట్ చేస్తూ ఆసక్తికర కామెంట్స్ జత చేశారు
- బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్నారంటూ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు
- యువకులు మద్యం తాగుతున్న దృశ్యాలను కృష్ణా పోలీసులు డ్రోన్ ద్వారా చిత్రీకరించారు
- "సారీ గయ్స్.. నేను మీకు ఎలాంటి హెల్ప్ చేయలేకపోతున్నా...
- ఎందుకంటే ఏపీ పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారు : మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** కృష్ణా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌ను మంత్రి నారా లోకేశ్ రీపోస్ట్ చేస్తూ ఆసక్తికర కామెంట్స్ జత చేశారు. ఇటీవల గుడివాడ పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాల వెనుక మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు గుర్తించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్నారంటూ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. యువకులు మద్యం తాగుతున్న దృశ్యాలను కృష్ణా పోలీసులు డ్రోన్ ద్వారా చిత్రీకరించారు. ఆ వీడియోకి 'మన్మథుడు' సినిమాలోని బ్యాగ్రౌండ్ మ్యూజిక్ జోడించి ఎక్స్‌లో పోస్ట్ చేయగా.. దానిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ రీపోస్ట్ చేశారు. "సారీ



గయ్స్.. నేను మీకు ఎలాంటి హెల్ప్ చేయలేకపోతున్నా. ఎందుకంటే ఏపీ పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారు" అని మంత్రి పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు తీపికబురు..

## యూవర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్!

**గత 12 ఏళ్లుగా కళ్లు కాయలు కట్టేటట్లు ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎట్టకేలకు అనుమతి లభించింది. ఈ మేరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ జీఓ21 కూడా జారీ..**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎట్టకేలకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత 12 ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యను ఒక్క సంతకంతో ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ జీఓ21 కూడా జారీ చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నియమించిన ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులను ఆమోదిస్తూ మార్గదర్శకాలను నిర్దేశించింది. దీని ప్రకారం మొత్తం మూడు దశల్లో ఈ నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఈ మార్గదర్శకాలను పాలకమండళ్ల సమావేశంలో ఆమోదించాల్సి ఉంటుంది. నియామకాల సమయంలో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్, రోస్టర్ విధానాలను కచ్చితంగా పాటించాలి. ప్రతి దశ తర్వాత అభ్యర్థుల జాబితా, మార్కులు



అధికారిక వెబ్‌సైట్లలో పొందుపరచాలి. 1:10 నిష్పత్తిలో అంటే ఒక్కోపోస్టుకు 10 మంది చొప్పున రెండోదశకు పంపిస్తారు. అక్కడి నుంచి 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. అయితే మొత్తం ఖాళీల్లో కేవలం సగమే భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

**నియామక ప్రక్రియలో మూడు దశలు ఇవే..** తొలిదశలో అకడమిక్ రికార్డ్, పరిశోధన ప్రదర్శన ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిస్తారు. రెండో దశలో విషయ పరిజ్ఞానం, బోధన నైపుణ్యాలను పరిశీలిస్తారు. ఇందులో 30 మార్కులు కేటాయిస్తారు. ఇక చివరి దశ అయిన ఇంటర్వ్యూకి 20 మార్కులుంటాయి. వీసీ అధ్యక్షతన ఎంపిక కమిటీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. అభ్యర్థి పరిజ్ఞానం, సబ్జెక్టు ప్రజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వం మూడో దశలో అంచనా వేసి మార్కులిస్తారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాశాఖ పరిధిలో మొత్తం 12 యూనివర్సిటీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 2,817 మంజూరు పోస్టులున్నాయి. వాటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1524 ఉండగా.. వాటిల్లో ప్రస్తుతం 463 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 1061 పోస్టులు ఖాళీ ఏర్పడుతుంది. ప్రస్తుతం సర్కార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు ఆమోదం తెలిపింది. అందులోనూ మొత్తం ఒకేసారి భర్తీ చేయకుండా.. కేవలం సగం పోస్టులే తొలుత భర్తీ చేస్తామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఎందుకు భర్తీ చేయడంలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో వేచి చూడాలి.

## అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీ

**(మొదటిపేజి తరువాయి)** నియంత్రణ చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే చాలా వరకు అనారోగ్య సమస్యలు దరిచేరే అవకాశం ఉండదు. రోజుకు కనీసం అరగంట పాటు తేలికపాటి వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రాణాయామం చేయాలని కూడా పిలుపు ఇస్తున్నా. ప్రపంచం అంతా ఇప్పుడు ప్రాణాయామాన్ని ప్రాక్టీస్ చేస్తోంది. ఇటీవలే న్యూట్రిఫుల్ అనే యాప్ తయారు చేశాం. దానికి స్కోచ్ అవార్డు కూడా వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన యాప్ ఇది. దీన్ని ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు.

## రోడ్లకు నిధులు కోరితే 24 గంటల్లో సీఎం మంజూరు చేశారు

**(మొదటిపేజి తరువాయి)** కోట్ల విలువైన పనులను మంజూరు చేశాం. టెండర్లు కూడా పిలిచాం. వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలి" అని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు..

**ఎండలు దంచికొడుతున్న వేళ వాతావరణ శాఖ కూల్ న్యూస్ చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.**



మండే ఎండల్లో తెలంగాణకు కూల్ న్యూస్ వచ్చింది. అవును రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమ, మంగళ, బుధవారాల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని %×వీణ% అంచనా వేసింది. ప్రధానంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం దక్షిణ బంగాళా ఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించింది. ఇది రాగల 24 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో వాయువ్య దిశలోను, ఆ తరువాత ఉత్తర దిశగా కదిలి, రాగల 48 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ఎఫెక్ట్‌తో తెలంగాణలో మంగళవారం, బుధవారం ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో ఓ మోస్తారు వర్షాలు చాలా ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుండి 40 కి మీ వేగంతో ఈదురు గాలులు వీచే చాన్స్ కూడా ఉందని వెల్లడించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

**తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం**

**విశాఖపట్నం:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది మంగళవారం వరకు వాయవ్య దిశగా నైరుతి బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉన్నట్లు విశాఖపట్నం వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత 48 గంటలపాటు ఉత్తరంవైపు ప్రయాణిస్తూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి విస్తరించే అవకాశమున్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఉత్తర కోస్తా, యానాంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే 4 రోజుల్లో క్రమంగా 2 నుంచి 3 డిగ్రీలు పెరిగి, ఆ తర్వాత స్వల్పంగా తగ్గుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో గరిష్ఠంగా 2 నుంచి 4 డిగ్రీలు పెరిగి, ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశముంది.

## సామాన్యుడికి బిగ్ షాక్..

**వంట గ్యాస్ ధర పెంపు!**

**కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరను రూ.50 పెంచింది. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులపై ఈ పెంపు మరింత భారం మోపుతుంది. ఉజ్వల పథకం కింద వచ్చే సిలిండర్ల ధరలకు కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ పెరుగుదల పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రేపటి నుండి ఈ కొత్త ధరలు అమల్లోకి వస్తాయి.**

ఇప్పటికే నిత్య అవసరం ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్యుడిపై మరోసారి భారం మోపింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా వంట గ్యాస్ ధర పెంచుతున్నట్లు




ప్రకటించింది. సిలిండర్‌పై రూ.50 పెంచినట్లు కేంద్ర చమురు మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు. ఈ పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడనుంది. ఇది ఉజ్వల పథకం సిలిండర్లకు కూడా వర్తిస్తుంది. ఈ ధరలు రేపటి నుంచి అమలులోకి రానున్నాయి. ధరల పెరుగుదల గురించి కేంద్ర పెట్రోలియం మంత్రి మాట్లాడుతూ.. 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 500 నుంచి రూ. 550కు పెరిగింది. ఈ ధర ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు వర్తిస్తుంది. ఇతరులు రూ. 853 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం పెంపు వినియోగదారులపై భారం మోపడం లేదని కూడా స్పష్టం చేశారు. సబ్సిడీ గ్యాస్ ధరల కారణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొన్న 43,000 కోట్ల నష్టాన్ని భర్తీ చేయడానికి ఇది సహాయపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# అయిల్ కంపెనీలకు సర్కార్ షాక్..

## లీటర్‌కు రూ. 2 చొప్పున పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు!

**పెట్రోల్ , డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలు సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి అమల్లోకి వస్తాయి. అయితే ఎక్సైజ్ సుంకం ఆయిల్ కంపెనీలే భరిస్తాయని, పెట్రోల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సామాన్యుడిపై ఎలాంటి భారం ఉండదని తెలిపింది.**

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంచింది కేంద్రం. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ , డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలు ఇవాళ సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి అమల్లోకి వస్తాయి. అయితే ఎక్సైజ్ సుంకం ఆయిల్ కంపెనీలే భరిస్తాయని, పెట్రోల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సామాన్యుడిపై ఎలాంటి భారం ఉండదని తెలిపింది. దేశవ్యాప్తంగా అయిల్ కంపెనీలకు షాకిచ్చింది కేంద్ర సర్కార్. ప్రజలపై మళ్లీ పెట్రోల్ బాంబు పడింది. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ ధరలకు ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.2 పెంచింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి వర్తిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం , భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన తరువాత కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎక్సైజ్ సుంకం నేరుగా సామాన్యుడి జేబుపై భారం పడదని కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గింది. దీని దృష్ట్యా ప్రభుత్వం భారత్ పెట్రోలియం, రిలయన్స్, హిందూస్తాన్ పెట్రోలియం వంటి పెట్రోలియం కంపెనీలపై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచింది.



ఇప్పుడు ఆ దేశ చమురు కంపెనీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందా లేదా ప్రస్తుత ధరలకే ప్రజలకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తూనే ఉందా అనేది చూడాలి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర గత కొన్ని రోజులుగా 15 శాతం తగ్గింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్లో 1 బ్యారెల్ ముడి చమురు ధర %వి%63.34, ఇది దాని అత్యల్ప స్థాయి. అటువంటి పరిస్థితిలో, దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే కంపెనీల లాభాలు పెరిగాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించింది. పెట్రోల్ ,డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.2 పెంచింది. చమురు కంపెనీలు చివరిసారిగా మార్చి 15న పెట్రోల్, డీజిల్ ధరలను మార్చాయి. ఆ సమయంలో, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్రోల్, డీజిల్ ధరలను రూ.2 తగ్గించారు. అప్పటి నుండి, దేశంలోని నాలుగు మెట్రో నగరాలలో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.2 తగ్గాయి. ప్రస్తుతం ఢిల్లీలో పెట్రోల్ ధర రూ.100 కంటే తక్కువగా ఉంది. చెన్నై, కోల్‌కతా, ముంబైలలో పెట్రోల్ ధర రూ.100 కంటే ఎక్కువగా ఉంది.

## ఏపీపీఈసెట్ నోటిఫికేషన్ విడుదల..

**రాత పరీక్ష ఎప్పుడంటే?**

**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యాయామ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీపీఈసెట్ 2025 నోటిఫికేషన్ తాజాగా విడుదలైంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో జనరల్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ650 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవల్సి ఉంటుంది..**

**గుంటూరు, ఏప్రిల్ 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యాయామ కాలేజీల్లో 2025–26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీపీఈసెట్ నోటిఫికేషన్‌ను



కన్వీనర్ ప్రొఫెసర్ పాల్‌కుమార్ విడుదల చేశారు. ఆన్‌లైన్ ద్వారా జూన్ 7లోపు దరఖాస్తులు పంపించాలని ఆయన సూచించారు. రూ.1000 అపరాధ రుసుంతో జూన్ 11లోపు, రూ.2 వేల అపరాధ రుసుంతో ఏప్రిల్ 13లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు జూన్ 12 నుంచి 14 వరకు అవకాశం కల్పించామని వివరించారు. జూన్ 17 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జూన్ 23 నుంచి ఏఎన్‌యూలో పీఈసెట్ ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలు అధికారిక వెబ్ సైట్ లో చెక్ చేసుకోవచ్చు.

**సౌదీలో వేర్‌హౌస్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు...** విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు అద్భుత అవకాశం. దళారుల మాయలో పడి అడ్డదారిలో విదేశాలకు పోయి చిక్కుల్లో పడి భవిష్యత్తు నాశనం చేసుకోకుండా రాజ మార్గంలో సౌదీ అరేబియాకి పంపే ఛాన్స్ మీ కాళ్ల వద్దకు వచ్చింది. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ఈ అద్భుత అవకాశాన్ని మీ ముందు ఉంచింది. సౌదీ అరేబియాలో వేర్‌హౌస్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వయసు తప్పనిసరిగా 22 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. అలాగే వేర్‌హౌస్ ఆపరేషన్స్‌లో రెండేళ్ల అనుభవం అవసరం. ఈ అర్హతలున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ సీఈవో ఓ ప్రకటనలో కోరారు. ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను tomcom.resume@gmail.com మెయిల్‌కు పంపాలని సూచించారు.

**గిరిజనుల్లో నైపుణ్య శిక్షణకు ఎన్‌ఐఆర్‌డీతో కళింగ వర్సిటీ కీలక ఒప్పందం..** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి, సామాజిక భద్రత, నైపుణ్య శిక్షణ కోసం జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎన్‌ఐఆర్‌డీ)తో భువనేశ్వర్‌కు చెందిన కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (కేఐఎస్‌ఎస్) డీమ్డ్ యూనివర్సిటీ ఏప్రిల్ 5న అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజనాభివృద్ధి, పరిశ్రమల స్థాపనపై ఈ రెండు సంస్థలు శిక్షణ కోర్సులను ప్రారంభించనుంది.

## బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..

**ఏపీకి మరో గండం..**

**ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. కొన్ని జిల్లాల్లో ఎండలు భగభగ మండుతుంటే.. మరి కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు దంచి కొడుతున్నాయి. మరో రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భిన్నమైన వాతావరణ పరిస్థితులే ఉంటాయని వాతావారణ శాఖ అధికారులు తెలిపారు.**



ఐఎండి సూచనల ప్రకారం ఉపరితల ఆవర్తనం ప్రభా వంతో ఈరోజు(07-04-25) ఉదయం 08.30 గంటలకు దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఇది రేపటి(ఏప్రిల్ 8) వరకు వాయువ్య దిశగా నైరుతి బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని ఆ తర్వాత 48 గంటల్లో ఉత్తర దిశగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వైపుగా కదిలే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో గురు,శుక్రవారాల్లో (10, 11 తేదీల్లో) ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రేపు, ఎల్లుండి(ఏప్రిల్ 8, 9) అకస్మాత్తుగా పిడుగులతో కూడిన అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోమవారం నంద్యాలలో 41.5℃, కర్నూలు(D) నడిచాగిలో 41.1℃, వైఎస్సార్(D) బలపనూరులో 41℃, ప్రకాశం(D) నందనమారెళ్ళలో 40.8℃, తిరుపతి(D) గూడూరు, విజయనగరం(D) నెలివాడలో 40.6℃, చిత్తూరు(D) నగరిలో 40.5℃, అన్నమయ్య(D) కంభంవారిపల్లె 40.4℃, పల్నాడు(D) రావిపాడులో 40℃ చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైందన్నారు. వైఎస్సార్ జిల్లాలో 14, నంద్యాల జిల్లాలో 10చోట్ల, ఇతర జిల్లాల్లో 15, మొత్తంగా కలిపి 39 చోట్ల 40℃కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వెల్లడించారు. ఎండతీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపి, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## పిడకల యుద్ధం..!

**ఎన్నో ఏళ్ల వింత ఆచారం..**

గాయపడ్డ వారు స్వామి వార్ల ఆలయానికి వెళ్ళి విభూతి రాసుకొని వెళ్ళిపోయారు. పిడకల సమరంలో హైలైట్ ఏంటంటే.. సంప్రదాయం ప్రకారం కారుమంచి నుంచి పెద్దరెడ్డి వంశస్తుడైన నందకిషోర్ రెడ్డి గుర్రంపై.. మందీ మార్బలం, తప్పెట్లు, మేళతాళాలతో కైరుప్పలకు వచ్చారు. దేవాలయంలోకి వెళ్లి పూజలు చేసి వెనుతిరిగారు. ఆపై పిడకల సమరం మొదలైంది. వీరభద్రస్వామి, కాళికాదేవి వర్గీయులు వేరు వేరుగా విడిపోయారు. పరస్పరం పిడకలతో దాడి చేసుకున్నారు. వందల సంఖ్యలో పిడకలు గాల్లోకి లేచి ప్రత్యర్థి వర్గంపై పడుతుంటే ఉత్సాహం రెట్టింపైంది. పిడకల దుమ్ము అకాశాన్నంటింది. తమను తాము రక్షించుకుంటూ ఎదుటి వారిపై పిడకలు విసురుకుంటూ గుంపులు, గుంపులుగా ప్రజలు కదిలారు. ఒక సారి ఒక వర్గం వారిది పైచేయి అయితే, మరో సారి మరో వర్గం వారిది పైచేయిగా నిలిచింది. తమ వర్గం వారు గెలవాలనే తపనతో మహిళలు పిడకలు అందిస్తూ సాయంగా నిలిచారు. కుప్పగా వేసిన పిడకలు అయిపోయేంత వరకు అరగంట పాటు పోరు కొనసాగింది. ఇక ఈ పిడకల సమరంలో దెబ్బలు తగిలిన వారు స్వామి వారి విబూదిని అంటించుకుని వెళ్లారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు కైరుప్పల చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు తరలి వచ్చారు.. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ప్రభుత్వ నిబంధనలు పాటించని మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులపై

# చర్యలు తీసుకోవాలి : CPI

**ఆదోని ఏప్రిల్ (రూరల్)07 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడానికి వాటర్ ప్లాంట్ యజమానులకు ప్రభుత్వ అధికారులతో అన్ని




రకాల అనుమతులు తీసుకొని వాటర్ ప్లాంట్ నిర్మించుకోవాలి. అయితే ఆదోని నియోజకవర్గ పరిధిలో ఉన్న కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్ లు నిబంధనలకు విరుద్ధంగా నీటిని శుద్ధి చేయడానికి నీటిని తెల్లగా మార్చడానికి ప్రమాదకరమైన రకరకాల రసాయనాలు ఉపయోగించి ఉప్పునీటిని మంచినీరుగా మార్చి పట్టణములో ఒక్కొక్క క్యాన్ కు 20 రూపాయలు వసూలు చేస్తున్నారని అలాంటి ప్లాంట్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోస్థానిక సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ మండల కార్యదర్శి సుదర్శన్, కలుబావిరాజు సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మదిరి ఎల్లప్ప, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బస్తాపురం లింగప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

### శారీరక శ్రమ కలిగినప్పుడే...

# మనిషి ఆరోగ్యంగా ఉంటాడు

**మహానంది ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** శారీరక శ్రమ కలిగినప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు అని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కార్తికేయ, ఎం పి హెచ్




ఈ ఓ హుస్సేన్ రెడ్డి అన్నారు. మహానంది మండల కేంద్రం ఏం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక వ్యాయామం తప్పనిసరి. జంక్‌ఫుడ్స్, వేపుళ్లు తినడం తగ్గించాలి. ఉప్పు, పంచదారను మితంగా తీసుకోవాలి. పిల్లలకు చిన్నప్పటి నుంచి ఆరోగ్య జీవన విధానాన్ని అలవాటు చేయించాలి. అప్పుడే వారు పెద్దయ్యాక కూడా ఎటువంటి రోగాలు లేకుండా జీవించగలుగుతారు. ఫైబర్ కలిగిన ఆహారం, తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలి. మత్తుపదార్థాలను మానివేయాలి. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కొంతసేపైనా ఆనందంగా గడపడానికి ప్రయత్నించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అమీనాభి, రాజు, మాజీ సర్పంచ్ కొప్పుల కోటయ్య, ఆరోగ్య కార్యకర్త భార్గవి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై.. సమగ్ర విచారణ చేపట్టాలి

### క్రైస్తవులు పాస్టర్ అసోసియేషన్

**పెద్ద కడబుర్ ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా మంత్రాలయం నియోజకవర్గం పాస్టర్ అసోసియన్ క్రైస్తవులు కమిటీ శాంతి ర్యాలీ







నిర్వహించారు. సోమవారం పెద్దకడబూరు లో యం.సి.పి.సి ప్రెసిడెంట్ సియస్ఐ సంఘ కాపరి రె వ ముత్తు మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి యుత ర్యాలీలో డా" అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు సమర్పించి ప్లకార్డులు పట్టుకుని ప్రవీణ్ మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆదోని డివిజినల్ చెర్మేన్ రె వ పాస్టర్ బి. చిన్న బాబు గారు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని కోరారు.ఆయన మరణానికి గల కారణాలను క్రైస్తవ సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దకడుబూరు ఆర్ సి యం ఫాధర్ సంజీవ్ కుమార్ మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగు మండలాలు మంత్రాలయం కౌతళం కోస్గి పెద్దకడుబూరు మండలంలోని నుండి అదిక సంఖ్యలో క్రైస్తవ ప్రజలు పెద్దకడుబూరు సబ్ స్టేషను ఆఫీసు నుండి తహశీల్దారు అఫీస్ వరకు భారీ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.నాలుగు మండలాలు ఎస్సీ క్రైస్తవులు అలాగే పాస్టర్స్ పెద్దకడబూరు సంఘ పెద్దలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పాస్టర్స్ మనోహర్ బాబు, దావిదు, ప్రకాష్, జయపాల్, ఇమ్మానుయెలు దేవపుత్ర, ప్రభాకర్, స్వామిదాదు, హెజ్కేలు, ప్రేమ కుమార్, ప్రసాద్ జయరాజు, ప్రభుదాసు, సుబాష్, సురేష్ అబ్రహాము నరసప్ప, భాషన్న, సుధాకర్ , ముక్రున్న ,అర్లప్ప, గ్రామస్థులు తదితరులు అదిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులతో బోర్డు చెలగాటం

### : ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ టౌన్ కార్యదర్శి గుండ్ల రాకేష్

**మహబూబాబాద్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** ఇంటర్ విద్యార్థుల తో తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు చెలగాటమాడుతుందని గుండ్ల రాకేష్ మండిపడ్డారు.. రోజుకు ఒక్కో




అధ్యాపకుడు 30 ఆన్సర్ షీట్లను దిద్దాలి. అటువంటిది 45 నుంచి 60 పేపర్లు దిద్దుతున్నారు. దీనితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.. నిర్లక్ష్యంతో హడావుడిగా పేపర్లు దిద్దిడం వలన రేపు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్టే.. కావున తక్షణమే ఉన్నత అధికారులు స్పందించాలి. మరియు గత 2019 సంవత్సరం ఏప్రిల్ లో ఇంటర్ ఫలితాల్లో గందరగోళం సృష్టించడం వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు పాల్పడ్డారు. కావున అటువంటి తప్పిదాలు చేయకుండా పకడ్బందీగా పేపర్లు దిద్దాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డ్ ను డిమాండ్ చేయడం జరిగింది.లేని యెడల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అదేవిదంగా తెలంగాణ ఇంటర్ బోర్డు ముట్టడిస్తామని హెచ్చరించారు.

### ఉద్యోగుల బకాయిలు చెల్లించిన...

# ప్రభుత్వానికి ధన్యవాదములు : డా.సందే మాధవ రావు

**గుంతకల్లు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, వారి కుటుంబ కనీస అవసరాలు ,సమస్యలు కూడా గుర్తించలేదని, దీంతో ఉద్యోగులు అన్ని విధాలా కష్టాలు పడుతూ తీవ్ర మనోవేదనకు గురి అయ్యారు.అని రాష్ట్ర బీసీ ఉపాధ్యాయ నేత, ఉపాధ్యాయ విద్యార్థి తల్లి దండ్రులు చైతన్య వేదిక కన్వీనర్ డా.సందే మాధవ రావు అన్నారు. శనివారం పట్టణంలోని సమావేశంలో మాట్లాడుతూ



గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి చెల్లించాల్సిన దాదాపు 25 వేల కోట్ల రూపాయలను చెల్లించకుండా, వాటిని బకాయిలుగా మార్చి పక్కనబెట్టిందన్నారు. ఇందువల్ల ఉద్యోగ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల బకాయిల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం వహించరాదన్నారు. కూటమి ప్రభుత్వం అమలులోకి వచ్చాక ఉద్యోగులు ప్రతినెల ఒకటవ తేదీననే జీతం తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా గతంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,చిరంజీవి రావు ముఖ్యమంత్రికి ఇచ్చిన వినతి మేరకు కూటమి ప్రభుత్వం 6,200 కోట్లకు సంబంధించి ఒకేసారి జిపిఎఫ్, గ్రాట్విటి, మెడికల్ రీఎంబర్స్ మెంట్, సిపిఎస్ చందాకు సంబంధించి దాదాపు రూ.3,200 కోట్లు సిపిఎస్ ఉద్యోగులకు జమ చేయడం అభినందనీయమన్నారు. ఇది చాలా మంచి పరిణామం అన్నారు.ఇది ప్రెండ్లీ ప్రభుత్వం అని సమస్యల పై ఎప్పటికప్పుడు ఉద్యోగ సంఘాలతో చర్చించటం హర్షించదగ్గ విషయం అని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఇతర హామీలన్నింటినీ త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన వాటి పరిష్కారం కోసం కృషి చేసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మరియు చిరంజీవి రావు సఫలీకృతుల య్యారన్నారు. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు స్నేహ పూర్వకముగా ఉంటూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# నెరవేరిన బీటీ రోడ్డు కల...!

### కృతజ్ఞతలు తెలియజేసిన ఛాయాపురం గ్రామస్తులు

**గుంతకల్లు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** అది వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం నుంచి గుంతకల్లు మీదుగా బళ్లారి, ఆలూరు, గుత్తి శివారులో రోడ్డును కలిపే మార్గం.






ఈ గ్రామాల ప్రజలు ఏ అవసరం ఉన్నా ఈ రోడ్డు గుండానే గుంతకల్లు కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ, కంకర,గుంతలు,అధ్వానంగా రోడ్డు ఉండడంతో చాలా అవస్థలు పడుతున్నారు. బీటీ రోడ్డు వేయాలని ఇక్కడి ప్రజలు గత ప్రభుత్వాలను ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోలేదు. కేవలం ఎన్నికల టైంలో నేతలు హామీ ఇవ్వడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారింది. ఇలా దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.దశాబ్దాల నాటి రోడ్డు కల కూటమి ప్రభుత్వంలో తీరింది. విషయాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రోడ్డును మంజూరు చేసింది. కొనకొండ్ల నుంచి ఛాయాపురం మీదుగా 7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును నిర్మించారు. రోడ్డు ను వేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యాల కేశవ్ కి, పయ్యాల శ్రీనివాస్ కి ఛాయాపురం గ్రామ ప్రజల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి రోడ్డు వేసినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డాక్టర్ సెల్ అధ్యక్షులు తమ్మినేని నాగభూషణం, కాకర్ల చంద్రశేఖర్ ,గోపాల్, పత్తిపాటి కృష్ణమూర్తి, తరిగోపుల రమేష్, మాలపాటి శ్రీనివాసులు,హరి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

### నర్సతండా ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




**మహబూబాబాద్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్స తండాలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,జడ్పీ ఎచ్ ఎస్ ఉప్పలపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బోడ మోక్షిత్, నర్స తండా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా భూక్య పవిత్ర , ఉపాధ్యాయులుగా గుగులోత్ ఇందు,గూగులోత్ షణ్ముఖ ప్రియా,ఫిజికల్ ఏడ్యూకేషన్ టీచర్ గుగులోత్ అశ్విత్, ప్రధానోపాధ్యాయులు భావ్ సింగ్,సహా ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు విషయంలో

# నిర్లక్ష్యం తగదు

**మంత్రాలయం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** అర్హులైన బీసీ లబ్ధిదారులకు తక్షణమే కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ బిఎస్‌-



ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజయ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని ఈఓఆర్డి ప్రభావతి కి గ్రీవెన్స్ లో రిప్రజెంటేషన్ సమర్పించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యలు చదువుకొని బిజినెస్ లో నైపుణ్యం ఉన్న ఎంతోమంది యువత బీసీ కార్పొరేషన్ రుణాలు ద్వారా ఆర్థిక లబ్ధి పొందాలని అప్లై చేసుకుని నేటికీ మూడు నెలలు అవుతున్న ఇంతవరకు ఎంపీడీవో కార్యాలయం నుండి ఫైలు కదలకపోవడం చాలా దారుణం అన్నారు, మంత్రాలయంలో ఎంపీడీవో వ్యవస్థ పనిచేస్తుందో లేదో అర్థం కాదన్నారు, తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకులకు రేఫర్ చేయాలన్నారు లేని పక్షంలో బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర, నరసింహస్వామి, రామకృష్ణ, బోయ రామాంజనేయులు, శివరాముడు, రాధమ్మ, బి రంగన్న ,తిమ్మప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అర్బన్ సీఐ గా చాంద్ బాషా

**పులివెందుల ఏప్రిల్ 07సూర్య న్యూస్:** ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలో భాగంగా పులివెందుల నూతన అర్బన్ సిఐ,గా చాంద్ బాషా, సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం



ప్రజలకు జీవితం స్వేచ్ఛ ప్రశాంతగా ఉండేటట్లు, అరాచక శక్తులపై ఉక్కు పాదం మోప్పుతానని శాంతి భద్రతలను కాపాడుతానని ఆయన అన్నారు.

### జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు...

# మార్కెట్ కమిటీల ఎంపిక ఎప్పుడు...?

### ఇప్పటికే పలు మార్కెట్ కమిటీల చైర్మన్ల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం...!

**మరి ఆలూరు మార్కెట్ కమిటీ ఎంపికపై గ్రహణం వీడేనా...?**

**అర్హత ఉన్న వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేనా... లేదా రాజకీయ చదరంగంతో ఎంపిక జరిగేనా...!**

**ఆలూరు మార్కెట్ యార్డు కమిటీపై ఎందరో ఆశావహుల ఎదురుచూపు...!...ఆశావుల ఎదురుచూపుకు బ్రేక్ పడే దెన్నడో..!**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 07 సూర్య న్యూస్:-** రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి కోసం ముందుగా ఆయా కమిటీల ఏర్పాటు చేయటం ఎంతో అవసరం. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నామినేటెడ్ పదవుల ఎంపికలో భాగంగా రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లను ఎంపిక చేస్తూ ప్రకటన విడుదల చేసింది. అయితే ప్రస్తుతం జిల్లాలో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాల వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ లను మాత్రమే ఎంపిక చేసింది. జిల్లాలో మరికొన్ని మార్కెట్ కమిటీలు అయినా కర్నూలు ఆదోని ఆలూరు మంత్రాలయం కోడుమూరు తదితర మార్కెట్ కమిటీల చైర్మన్ లను ఎంపిక చేయటంలో మాత్రం ఇంకా ప్రకటన విడుదల చేయలేదు. దీంతో ఆశావహులలో మరింత ఉత్కంఠ నెలకొంది. అలాగే ముఖ్యంగా జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ రేసులో ఇప్పటికే పలువురు వారి వారి అభ్యర్థనలను పార్టీలో వారికి అనుకూలంగా ఉన్న ముఖ్య నాయకులతో లాబీయింగ్ కు ప్రయత్నిస్తున్నారని స్థానికంగా గుసగుసలు వినబడుతున్నాయి. అయితే మార్కెట్ యార్డు చైర్మన్ రేసులో పార్టీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన వారికే పదవులను కట్టబెట్టాలని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఇప్పటికే అధిష్టానానికి సైతం విన్నవించారు. గతంలోనే రిజర్వేషన్లు ఖరారు కావటం ఆలూరు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ ఎస్సీకు కేటాయించటంతో ఆ వర్గంలోని




తెదేపా నాయకులంతా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి నేను సైతం అంటూ ఇప్పటికే పోటీ పడుతుండటం గమనార్హం. అయితే ఆలూరు నియోజకవర్గంలో గతంలో వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడిన వారికి మరియు అప్పటి ప్రభుత్వం పార్టీ నాయకులపై ఒత్తిడి తీసుకువచ్చి వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టిన వాటిని సైతం ఎదొరొడ్డి నిలిచిన వారికి ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఇస్తారా... లేదా ఈ మధ్యకాలంలోనే ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పదవిని కట్ట పెడతారా అన్న విషయం తేలాల్సి ఉంది. ఇదంతా ఒక ఎత్తైతే పార్టీ అధిష్టానానికి ఆలూరు నియోజకవర్గంలో ఏ నాయకుడు పార్టీకి పనిచేశారో... ఎవరు చేయలేదో అన్న విషయం కూడా పార్టీ అధిష్టానానికి తెలిసే




ఉందని..అంతేకాకుండా స్థానికంగా ఆలూరు నియోజకవర్గం నుండి ఎన్నో ఫిర్యాదులు నాయకులపై వచ్చాయని వాటిని కూలంకుషంగా తెలుసుకునేందు కోసం పార్టీ త్వరలోనే స్థానికంగా నియోజకవర్గ మొత్తం మీద ఐవిఆర్ సర్వేల ద్వారా సమాచార సేకరణ చేపడుతోందని ఈ సర్వే మూలకం గానే ఎవరికి పార్టీ పదవులు కట్టబెట్టాలో ఎవరికి ఇవ్వరాదు అన్న అంశాన్ని సైతం నీకు తెలుస్తోందని కొంతమంది పార్టీ పెద్దలు చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతంగా పిలవబడే ఆలూరు నియోజకవర్గానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో... తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే మరి...!

### ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు

# తరలిరండి

**తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ**

**మహబూబాబాద్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని



విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సంబందిత కరపత్రా లను బయ్యారం మండలంలోని కంబాల పల్లి గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30 తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని లేనియెడల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు,,చీమల శివ కుమార్,చీమల గోపాల్,దుగారపు సురేష్,చీమల రాజు,తోలేం మురళి,తాటి స్వామీ,సూర్ణపాక వీరభద్రం,పొనక జనార్ధన్,ఈసం మాదవ రావు,కోరం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**ఏలూరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** అడవితల్లి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలోని దుంబ్రిగూడలో



సోమవారం ఆయన మాట్లాడు తూ.. ఆదివాసీ గ్రామా లకు సరైన రహదారులు లేవు మన్యం ప్రాంతాల్లో రోడ్లు వేయాలని సీఎం ఇంటికి వెళ్లి కోరాను. నేను కోరిన వెంటనే రూ.49 కోట్లు మంజూరు చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.400 కోట్లు మంజూరు చేస్తున్నాం. అడవిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది అని అన్నారు.అలాగే అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు కిట్లను పంపిణీ చేసారు పవన్ కళ్యాణ్. గ్రామంలోని చిన్నారులకు తనతో తెచ్చిన స్వీట్ బాక్సు లను అందించారు పవన్ కళ్యాణ్. అలాగే గ్రామస్తుల ముఖాముఖిలో గ్రామస్తులు అడిగిన 12 సమస్యలను ఆరు నెలల్లోపు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇచ్చారు.

### భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా...

## అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన సీనియర్ విలేకర్ దొడ్డప్ప వారి కుమార్తె భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో





ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జయప్రకాష్ , మాట్లాడు తూ రోజున భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్పరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు నాగరాజు, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, దొడ్డప్ప,జయప్రకాష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారుల్లో...

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఏలూరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్.** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తులకు సమాధానం ఇచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి



నితిన్ గడ్కరీ. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 216-ఏ, 16 జాతీయ రహదారుల్లో నెల కున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు జిల్లా భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్ళ, కైకరం,చేబ్రోలు, నారాయణపురం గ్రామాల సమీపంలో గుర్తించిన ఏడు బ్లైండ్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్లు లేదా సబ్‌వేలు నిర్మించాలని, సీతంపేట వద్ద ఫ్లై ఓవర్, బాక్స్ కల్వర్టు, ఉంగుటూరు గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి విధులు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మార్చి 11న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలతో కూడిన వినతి పత్రాలను కేంద్రమంత్రికి అందజేశారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బదులిచ్చారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

# చిల్లర రాజకీయాలకు చిరునామా కాంగ్రెస్ నేత అమర్ నాధ రెడ్డి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి ఏప్రిల్ 07సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేసేది అమర్ నాధ రెడ్డి ,అని భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ ఒక జాతీయ వాద సిద్ధాంతం తో పని చేస్తున్న నన్ను చిల్లర రాజకీయాలు చేస్తున్నావని అంటావా అమర్ నాధ రెడ్డి చూడు ఇక నీ చిట్టా విప్పుతా అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు పెద్దలు తులసిరెడ్డి నీ అడ్డం పెట్టుకుని అనేక చిల్లర రాజకీయాలకు తెర తీసింది అమర్నాధరెడ్డి అని అన్నారు. ఆయన మెప్పు పొందెందుకు అనేక మందిని పార్టీ కి దూరం చేసిన ఘనత అమర్నాథ్ రెడ్ట్ కి దక్కుతాదని చెప్పారు. ఈయన ను నమ్మి అనేక మంది ట్రిపుల్ ఐటీ లో ఉద్యోగాల నిమిత్తం డబ్బులిచ్చి మోసపోయారని చెప్పారు. తులసిరెడ్డి తులసి వనం లాంటి వారు వారి జతలో చేరిన నువ్వు ఒక గంజాయి మొక్కవని తెలిపారు. వేంపల్లి సతీష్ రెడ్డి, ద్వారా బద్వేల్ వీరారెడ్డి దగ్గర చేరి ఆయన దగ్గర చిల్లర రాజకీయాలు చేయడం తో నిన్ను ప్రక్కన పెట్టిన విషయం వాస్తవం కదా అని అన్నారు. అదే సతీష్ రెడ్డి ని బహిరంగంగా విమర్శించినది నువ్వు కదా అని అన్నారు. ఇక చివరికి చేసేది ఏమీ లేక కందుల శివానంద రెడ్డి ఐటిఐ లో పనిచేస్తూ వారికి నమ్మినబంటు అని చెప్పి వారి కాంప్లెక్స్ లోని ఉన్నవారి దగ్గర చిల్లర రాజకీయాలు చేసి డబ్బులు గుంజింది వాస్తవం కాదా అని అన్నారు. అదే కందుల నానీ నీ మీద విచారణ చేయించి చిల్లర



రాజాకీయాలు చేసావని గుర్తించి నిన్ను కాంప్లెక్స్ బాడుగలు రాబట్టవద్దు అని వార్నిగ్ ఇవ్వలేదా లేదా అమృనాధ రెడ్డి అని అన్నారు.నువ్వు కావాలంటే చెప్పు నీ వద్ద మోసపోయినవారి లిస్టు పెట్టడానికి నేను సిద్ధం గా ఉన్నానని చెప్పారు. సాయంకాలం పత్రికలో పనిచేస్తున్నంత కాలం చిల్లర రాజకీయాలకు పాల్పడడం తో నిన్ను వారు విలేకరిగా తీసేసింది వాస్తవం కదా అని అన్నారు. ఇప్పుడు విశాలాంధ్ర పత్రిక ను అడ్డు పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేస్తున్నది నువ్వు కాదా అని అన్నారు. నేను డిపిఓ, ను కలసి వేంపల్లి గ్రామపంచాయితీ లో జరిగిన అవినీతి మీద విచారణ చేయించాలని కోరిన తర్వాత నువ్వు అవినీతి ఆరోపణలు వున్న ఉద్యోగి దగ్గర చిల్లర గుంజి తులసిరెడ్డి కార్యాలయం నకు తీసుకువెళ్లి హల్ చల్ చేసింది నువ్వు కదా అమరనాథ రెడ్డి అని అన్నారు. వేంపల్లి బజారులో కాని, అడ్డరోడ్డు లో కాని, బస్టాండ్ లో కాని మనం ఇద్దరం నిలబడతాం ఎవరు చిల్లర రాజకీయాలు చేస్తున్నది చెప్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అక్రిడియషన్ పొంది రాజకీయ పార్టీ లో ఎలా పనిచేస్తావ్ అమరానాథ్ రెడ్డి, ఇదే విషయం పై జిల్లా కలెక్టర్, ను కలసి నువ్వు పాల్గొన్న కార్యక్రమాల వివరాలు చెబుతా తర్వాత కందుల ఐటిఐ, లో ఇన్విజిలెటెర్ గా పనిచేస్తూ విద్యార్థులను పాస్ చేయిస్తానని చెప్పి డబ్బులు గుంజిన సంగతి వాస్తవం కాదా! త్రిపాత్రాబినయం చేస్తూ మూడు రకాల చిల్లర పనులు పనులు నువ్వు చేస్తున్నా నీ తండి చనిపోయినప్పుడు పాడే మోసాడు చూడు తులసి రెడ్డి అది ఆయన గొప్పదనం సిగ్గుండాలి ఇన్ని సంవత్సరాలు నుండి ఎంతమంది దగ్గర చిల్లర పనులుచేసావో ఒక సారి ఆత్మవిమర్శ చేసుకో అని అన్నారు.ఈ కార్యక్రమం లో భాజపా మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మహాలక్ష్మి వెండి దేవాలయ..

## పునః ప్రతిష్టా మహోత్సవాలు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** పట్టణంలోని అద్దాల బజార్లో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి వెండి దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభ



మయ్యాయి. దేవస్థానం వద్ద ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన మండపంలో గణపతి పూజ, పుణ్యాహ వచనం, గోపూజ, మాతృక పూజలు, పంచగవ్య ప్రాస న, దీక్ష ధారణ, రక్షాబంధనం సర్వ తోభద్ర మండలాది ఆవాహనలు, అగ్ని మదనం, అగ్ని ప్రతిష్ట, వాస్తు హెూమం, పర్యగ్నీకరణం ఇత్యాది వైదిక క్రతువులను దేవస్థానం వైదిక సలహాదారులు భరద్వాజ శర్మ దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు, సెక్రటరీ కొండూరి నాగేశ్వరరావు,నిర్మాణ కమిటీ చైర్మన్ సూరె రాముల ప్రత్యక్ష పర్యవేక్షణ లో యాజ్ఞీకులు జొన్నాబట్ల కిషోర్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ,సత్యనారాయణ శర్మ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాలు దేవస్థానం అర్చకులు పరాంకుశం రామకృష్ణమా చార్యులు నిర్వహించారు. దేవస్థానం గర్భాలయం ఆధునికీకరణ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పున ప్రతిష్ట కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈనెల 9వ తేదీ బుధవారం ఉదయం తాత్వికులు బలుసు పాడు శ్రీ గురుధాం వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ,వసంతలక్ష్మి దంపతుల సువర్ణ హస్తాలతో యంత్ర ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది.అందులో భాగంగా సోమవారం యాగశాల ప్రవేశం,వాస్తు హెూమా లను నిర్వహించారు. పున ప్రతిష్ట విరాళాలు ఇచ్చిన దాతలు, భక్తులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ, జెండాను చించిన వారిపై

## చర్యలు తీసుకోవాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది డిమాండ్**

**హెుళగుంద ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** మండలంలోని లింగంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం గ్రామకంఠం బంజరదొడ్డి గవర్నమెంట్



స్థలంలోభూమి పూజ చేశారని,ఆస్థలంలో అంబేద్కర్ ఫ్లెక్సీని మరియు జండాను ఆవిష్కరించడం జరిగిందని అయితే గ్రామానికి చెందిన కొంతమంది అగ్రకులస్తులు దాన్ని చూసి జీర్ణించులేక గత రాత్రి ఫ్లెక్స్ ను మరియు జండా కట్ట ను ధ్వంసం చేశారని అలా రాత్రి సమయంలో దాడి చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఘోరంగా అవమానపరిచిన వారిని వేంటనే శిక్షించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షుడు మహానంది డిమాండ్ చేశారు.దీనిపై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫ్లెక్సీ చించిన వారినిగ్రామ బహిష్కరణ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ యూత్ అధ్యక్షుడు వెంకటరాముడు,మాల మహానాడు కన్వీనర్ భరత్, మాల మహానాడు నాయకులు మల్లికార్జున,హనుమంతు, రాముడు,భీమలింగ,మల్లి, మూర్తి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సమరభేరి వాల్ పోస్టర్ను...

## విడుదల చేసిన బీఎస్పీ

**జగ్గయ్యపేట ఏప్రిల్07 సూర్య న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గం కార్యవర్గ సమావేశం సోమవారం నియోజకవర్గ అధ్యక్షులు కొదమల వెంకటరత్నం అధ్యక్షతన స్థానిక సీతారాంపురంలో వున్న పార్టీ కార్యాలయంలో నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదమల



ప్రభుదాసుతో కలిసి బీసీ సమరభేరి వాల్ పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ విజయవాడ గాంధీ నగర్ లోని ధర్నా చౌక్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈనెల 11న బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేసేందుకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుదాసు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని అతి త్వరలో పార్టీని శక్తివంతంగా బూత్ స్థాయి నుండి నిర్మాణం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు.అలాగే, రానున్న కాలంలో నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలపై బహుజన సమాజ్ పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు. రాజశేఖర్,రాహుల్, కృష్ణవేణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన..

**నాట్య గురువు మానస**

**ధర్మవరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** శ్రీరామనవమి వేడుకలో భాగంగా పట్టణంలోని ఎర్రగుంట లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానమునందు నిర్వహించినటువంటి మానస నృత్య కళా కేంద్రం ఆధ్వర్యంలో శిష్య బృందం ఆలపించిన నాట్య



ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నాట్య గురువు మానస మాట్లాడుతూ పండుగ సందర్భంగా మా నృత్య కళా కేంద్రాన్ని ఆహ్వానించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనాటి ప్రదర్శనలో 20 మంది చిన్నారులు నిర్వహించిన నృత్యాలు అందరిని అబ్బురపరిచింది అని తెలిపారు. శ్రీరామచంద్రుని సంకీర్తనలతో చిన్నారుల నృత్యం చూసిన భక్తాదులు విశేషంగా తమ భక్తి భావాన్ని చప్పట్లతో మారుమోగించారు అని తెలిపారు. అనంతరం గురువు మానసను ఆలయ కమిటీ వారు సత్కరించారు. 20 మంది చిన్నారులకు ప్రశంసా పత్రాలను ఆలయ కమిటీ వారు అందజేశారు.

# ముస్లింలను దగా చేసిన ప్రభుత్వాలకు బుద్ది చెబుతాం

**: వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు**

**జగ్గయ్యపేట ఏప్రిల్07 సూర్య న్యూస్ :** అనాదిగా నవాబులు ,చక్రవర్తులు పేదల కోసం విరాళంగా ఇచ్చిన కోట్ల రూపాయల విలువ గల వక్ఫ్ ఆస్తులను రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా స్వాధీనం చేసుకొని ముస్లింలను దగా చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ముస్లింలు తగిన బుద్ధి చెబుతారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో స్థానిక ముస్లిం నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముస్లింలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక దారుణంగా ముస్లింలను వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అద్యక్షురాలు పురందేశ్వరి లు ముస్లింల ఆగ్రహానికి బలికాక తప్పదని అన్నారు.వక్ఫ్ బిల్లుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముక్త కంఠంతో వ్యతిరేకించిందన్నారు. మాజీ సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి లోక్ సభ మరియు రాజ్యసభ లో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా యంపిలతో పార్టీ గళాన్ని వినిపించారని తెలిపారు.ముస్లింలకు మంచి జరగాలంటే కేవలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు.ఈ



వక్ఫ్ బిల్లుని రద్దు చేసే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజానికి అండగా ఉంటుందని, అలాగే వక్ఫ్ బిల్లు రద్దు అయ్యే వరకు జగ్గయ్యపేట నియోజకవర్గం తరుపున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పఠాన్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్ , వైయస్ఆర్ సిపి జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్ ,జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ రన్ హుస్సేన్ , పట్టణ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సయ్యద్ ఆలీ , పట్టణ వాలంటీర్ విభాగ అద్యక్షులు షేక్ ఇమ్రాన్ , ముస్లిం నాయకులు షేక్ మీరా సాహెబ్ , షేక్ లాల్ జాన్ , షేక్ జానీ , షేక్ ఆసిఫ్ , షేక్ మహమ్మద్ , షేక్ బాజీ , షేక్ రియాజ్ , షేక్ అహ్మద్ , షేక్ గౌస్ , షేక్ ఖాదర్ , షేక్ జలీల్, షేక్ నాగుల్ మీరా , షేక్ గని, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు లాహెూరీ బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మూల హస్తం పార్టీ నుండి...

# కవల పార్టీకి జంపు



**విశాఖపట్నం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** పీసీసీ ప్రధాన కార్యదర్శి మూల త్వరలోనే బిజెపికి జంప్ అవుతున్నారు అన్న పుకార్లు షికారులు చేస్తున్నాయి ఇటీవల కాలంలో కాంగ్రెస్లో కీలకమైన పాత్ర పోషిస్తూ విశాఖలోనే మూలా వెంకట్రావు అంటే కాంగ్రెస్ అనే పేరు తెచ్చుకున్నారు అయితే ఈ మధ్యకాలంలో బిజెపి ఎమ్మెల్యే తో మంతనాలు జరిపి కేంద్రమంత్రి ఆధ్వర్యంలో బిజెపి కొండవా కప్పించుకోవాలని ఎదురుచూస్తున్నారు ఏదైనాప్పటికీ మూల హస్తం గుర్తు వీడి కమలం గుర్తులోకి మారుతున్నారు అన్న వార్తలు షికారు చేస్తున్నాయి.

# నష్టాల బాటలో పసుపు రైతులు

### గత ఏడాదితో పోలిస్తే తగ్గిన ధరలు

### పెరిగిన పెట్టుబడులు తగ్గిన దిగుబడులు

**నంద్యాల ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** పసుపు సాగు చేసిన రైతులకు నష్టాల ఘాటు తప్పేలా లేదు. పసుపు ఆశించ మేర దిగుబడి లేకపోవడం అదే సమయంలో మార్కెట్లో






గిట్టుబాటు ధర కూడా దక్కడం లేదు. మార్కెట్లో పసుపు క్వింటా 9-10 వేలు పలుకుతున్నడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నంద్యాల జిల్లాలో మిర్చి పంట వేసిన రైతులు నష్టాల బాటలో పడినప్పుడే పసుపు రైతులు అదే పరిస్థితి ఏర్పడింది. నంద్యాల జిల్లాలో ఎక్కువగా తూర్పు ప్రాంతమైన మహా నంది, నంద్యాల, రుద్రవరం మండలాల్లో పసుపు ఎక్కువగా పండిస్తారు అనుకున్న స్థాయిలో వర్షాలు పడాకపోవడంతో రైతులు బోర్లపై ఆధార పడాల్సి ఉంది. పంట బాగా పండితే అప్పులు తీరిపోతాయని ఆశలతో పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం నెల రోజుల నుంచి పసుపు తవ్వకాలు ప్రారంభమయ్యాయి. అయితే దిగుబడి తగ్గడంతో రైతులకు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎకరాకు 40 కిట్టాల దిగుబడి రావాల్సి ఉంది, కనీసం 30 క్వింటాలు కూడా రాకపోవడంతో పంటపై చేసిన అప్పుడు ఎలా తీరుతాయా అని ఆందోళన చెపుతున్నారు.

**ఎకరాకు రెండు లక్షల ఇరవై వేలు పెట్టుబడి:-** పసుపు పంటకు పెట్టుబడి అధికంగా ఉంటుంది. భూమి కౌలు, విత్తనం కొనుగోలు, రసాయనిక ఎరువులు ,పురుగు మందులు, కలుపు తీయడం వీటికి సుమారు లక్షల ఇరవై వేలు పెట్టుబడి వస్తుంది. పసుపుఆకుకోయడం, తవ్విన తర్వాత నుర్పిడికి, పాలిసింగ్ కు సుమారు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. గత ఏడాది పసుపు తింట 14,000 పలకగా ప్రస్తుతం 9 నుంచి 10 వేల మధ్య పలుకుతుంది. నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండిన పంట నిల్వ ఉంచుకొని అప్పు చేసుకోవడం ఇష్టం లేక వచ్చిన ధరలకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# మలకన్న కు ధన్యవాదములు

### రాయదుర్గం విశ్వ హిందూ పరిషత్

**రాయదుర్గం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** పట్టణంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఎన్నో ఏళు ్లగా వెలసి, నిరాదరణకు గురైన శ్రీ ఆంజనేయస్వామి వారికి విశ్వ హిందూ పరిషత్



ఆధ్వర్యంలో అనేక పోరాటాల తర్వాత దాతల సహకారంతో స్వామివారికి శాశ్వత కట్ట ఏర్పాటు చేసి బజరంగీ హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించడం మీ అందరికీ విధితమే.అయితే నిన్నటి రోజున ఈ విగ్రహానికి వాల్మీకి సేవా సమితి ఉపాధ్యక్షులు అయిన మలకన్న రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేయడం అభినందనీయమని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చినందుకు వారికి విశ్వ హిందూ పరిషత్ ధన్యవాదాలు తెలుపుతున్నది.ఈ సందర్భంగా హిందూ బంధువు లందరికీ చేయు విజ్ఞప్తి ఏమనగా దాతలు ముందుకు వచ్చి భవిష్యత్తులో శాశ్వత గోపుర నిర్మాణానికి కృషి చేయాలని విశ్వ హిందూ పరిషత్ విన్నవించుకుంటున్నది.బజరంగీ హనుమాన్ విగ్రహానికి స్వచ్ఛందంగా నీడను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన మలకన్నగారికి మరొకసారి విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయు కోరుతున్నాము.

### ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన...

# నీటినే తాగండి : డాక్టర్ సునీత

**సి బెళగల్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని సి బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల ప్రజలు



అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించాలని డాక్టర్ సునీత ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు,అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని అలాగే ప్రతిరోజు అరగంట వ్యాయామం చేయాలని పరిశుభ్రమైన నీరు త్రాగాలని తెలియజేశారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారము గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేస్తూ ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాలని మరియు దురాలవాట్లకు దూరంగా ఉండాలని పొగాకు సిగ్రెట్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితానికి అలవాటు పడాలని భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. మరియు మండల ప్రజలు గర్భిణీ స్త్రీలు హాస్పిటల్లోనే ప్రసవం కావాలని ప్రభుత్వ పరమైన ప్రోత్సాహకాలు పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సి హెచ్ ఓ ఉమామహేశ్వరి ఎంఎల్ హెచ్ పిలు హెల్త్ సూపర్వైజర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రెండు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్

**చింతలపూడి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో రెండు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది. దీనిలో మొదటి రోజు వర్క్ షాప్ లో భాగంగా ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు మరియు అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. మొదటి విభాగంలో ఆన్లైన్లో డాక్టర్ హీరో ఓహ్ హేమ అమెరికా నుండి దంత క్షయం, దాని నివారణ చర్యలు గురించి వివరంగా మాట్లాడారు.డా ఏ. నారాయణరావు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరెంటెంట్ మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటి ఆహారం తీసుకో కూడదో, ఏ ఆహారంలో ఎంత శాతం కొవ్వు పదార్థం ఉందో వివరంగా చెప్పడం జరిగింది. వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ సయ్యద్ మీర్ హసీం మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది. కళాశాల స్థలదాత నందిగం వివేకానంద చౌదరి కుమారుడు






నందిగం రాఘవ చౌదరి ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ఉండాలని, సదస్సులో ఉన్న వారందరితో ముచ్చటించారు. వారు వ్రాసిన పుస్తకం అవార్డును సంతరించుకుంది. ఆ పుస్తకాన్ని కళాశాలకు జ్ఞాపికంగా కళాశాల ప్రిన్సిపాల్ కి ఇవ్వడం జరిగింది. డా. డి తులసి ప్రియ ఆరోగ్య పరమైన సవాళ్లు గురించి చెబుతూ మంచి సూచనలు ,సలహాలు ఇవ్వడమే కాక విద్యార్థులతో చిన్నచిన్న యాక్టివిటీస్ చేయించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. డాక్టర్ నవీన్ చంద్ర విజయవాడ ఎముకల నిపుణులు మాట్లాడుతూ ఎముకలు గట్టిగా ఉండాలంటే క్యాల్షియం మరియు డి విటమిన్ ఎక్కువగా అవసరం అవుతుందని వయసు మీద పడేసరికి ఎక్కువగా ఈ సమస్యలతో ప్రజలు బాధపడుతూ ఉంటారని వాటికి తగిన నివారణ ఎలాంటిదో వారి మాటల్లో వివరించడం జరిగింది.కో కన్వీనర్ డా.బి సరస్వతి వందన సమర్పణతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### పార్టీ సభ్యత్వం ప్రమాద బీమా కార్డులను

# అందజేసిన ఎమ్మెల్యే

**ఏలూరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్.** చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల



మేరకు పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా కార్డులను చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 2 సంవత్సరాలకు కలిపి 100 రూ.చెల్లిస్తే 5 లక్షల ప్రమాదబీమాను జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వర్తింప చేయడంతో,టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ చొరవతో చింతలపూడి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపించారని,భీమ్ విషయంలో వారి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తామని బోడా నాగభూషణం అన్నారు.ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ 100రూ.చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారనీ,అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నామని దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చింతలపూడి టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, కార్యదర్శి బోడ సాగర్, మాజీ వార్డ్ మెంబర్ పోతురెడ్డిపల్లి జయరాజు, పడమటి సుబ్బారావు,పీక నాగేంద్ర, సురేంద్ర, పాత చింతలపూడి గ్రామ ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### అకాల వర్షానికి నేలమట్టం అయిన

# విద్యుత్ స్తంభాలు

### పునర్ నిర్మించేందుకు కృషి చేస్తున్న ఎలక్ట్రికల్ ఏఇ ఏ డి మరియు సిబ్బంది

**చింతలపూడి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** చింతలపూడి మున్సిపాలిటీ పరిధిలో అకాల వర్షానికి ఎలక్ట్రికల్ స్తంభాలు మరియు చెట్లు మొన్న జరిగినటువంటి ఈదురు గాలులకు





నేలమట్టం అయ్యాయి. స్థానిక చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి ఎలక్ట్రికల్ ఏ డి రాంబాబు నాయక్ వెంటనే స్తంభాలు పున నిర్మించి విద్యుత్ అంతరాయం లేకుండా మరియు వాటర్ సప్లై చేసే మోటర్లు కాలిపోయిన వాటిని వెంటనే వాటిని రిపేర్ చేసి ప్రజలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా రెండు రోజులుగా నిరంతర కృషి చేస్తున్న ఏడీ కి చింతలపూడి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ

# బకాయిలను చెల్లించాలి

### - వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి

**హొళగుంద ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నందు బకాయి పడ్డ 3500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం



ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన నిరుపేద వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకము సంజీవిని లాంటిదని, అలాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని అందుకే రాష్ట్రంలోనే అన్ని నెట్వర్క్ ఆసుపత్రిలో సమ్మెకు దిగటం జరిగిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయి పడ్డ నిధులను చెల్లించి ఆరోగ్యశ్రీని పేదలకు అందించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా నెట్వర్క్ ఆసుపత్రులన్నీ సమ్మెకు దిగటంతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయకుండా ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతోందని మండిపడ్డారు. గతంలో తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ప్రజలు ఆసుపత్రి వెళ్లిన తర్వాత ఎవరు కూడా ఇబ్బంది పడకుండా ఆరోగ్య శ్రీ పథకం గురించి పరిశీలించేవారని,రాష్ట్రంలో 45 లక్షల మందికిపైగా 13 వేల కోట్ల రూపాయలు ప్రయోజనం సమకూర్చిన ఘనత దేశంలో ఎక్కడా లేనివిధంగా 17 వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా తమ నాయకుడిదని అన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ నందు బకాయి పడ్డ నిధులను వెంటనే విడుదల చేసి నిరుపేద, మధ్యతరగతి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం అందేలా చూడాలని ఆయన అన్నారు.

### ఎండోమెంట్ కమిషనర్ ని కలిసిన జై భీమ్ బహుజన్ సమాజ్ పార్టీ...

# రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ ఇంచార్జ్ చిందనూర్ నాగరాజు

**రాయదుర్గం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** జై భీమ్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ ఇంచార్జ్ చిందనూర్ నాగరాజు ఎండోమెంట్ కమిషనర్ ని కలవడం జరిగింది ఆయనకు



రాయదుర్గంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడిలో జరిగిన అపచారాన్ని క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది విగ్రహాలను తొలగించి మరియు విగ్రహాల యధా స్థానంలో పెట్టడంపై ఆయనకు వివరించడం జరిగింది . ఆయనతో సింధనూరు నాగరాజు మాట్లాడడం జరిగింది . ఆయన ఈ సమస్యను ఉద్దేశించి కొన్ని విషయాలను బహుజన్ సమాజ్ పార్టీ నాయకులకు తెలియజేయడం జరిగింది . ఆ విషయాలు ఏంటబ్బా అంటే పత్రికల్లో మీడియాలో వచ్చే అంతవరకు జరిగిన అపచారం ఆయనకు తెలియదని చెప్పడం జరిగింది తెలిసిన తర్వాత ఈవో నరసింహారెడ్డి ని ఈ విషయంపై కమిషనర్ వివరణ కోరడం జరిగింది. ఆయన ఇంతవరకు ఎటువంటి వివరణ ఇవ్వలేదని ఆయన మాకు చెప్పాడు. రెండు రోజుల్లో నేనే స్వయంగా ఎంక్వయిరీ ఎంక్వయిరీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది బహుజన సమాజ్ పార్టీ నాయకులు అసిస్టెంట్ కమిషనర్ ని. విగ్రహాలు తొలగించడానికి మీకు అధికారం ఉందా అని ప్రశ్నించగా లేదండి దీనికి ఒక ప్రాసెస్ అనేది ఉంటుంది ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుంచి స్తపతీ అనే అధికారి కర్నూల్ నుండి వచ్చి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పీఠాధిపతుల అనుమతులు తీసుకొని ఎండోమెంట్ అధికారులకు సమర్పించి దానిపైన శాస్త్రపద్ధంగా ఏ విధంగా జరపాలని. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఆలోచన చేసి ఎండోమెంట్ పద్ధతిలో ఏ విధంగా జరపాలో ఆ విధంగా జరుపుతాము. ఎవరు ఇష్టానుసారం వారు ఇలా చేయడానికి వీలు ఉండదు అది చట్టరీత్యా నేరం దీనిపైన పూర్తి విచారణ జరిపి త్వరలోనే అందరికీ తెలియజేస్తామని ఆయన వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి అంకే కుల్లాయప్ప మహిళా నాయకురాలు రత్నమ్మ మరియు బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ వాడుదాం - పర్యావరణాన్ని రక్షిద్దాం

### మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం...ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల ఖాతాలలో ఘనత చంద్రబాబు గారిదే

### కోవూరు నియోజకవర్గంలో 90 కోట్లతో విద్యుత్ శాఖలో ఆధునీకరణ పనులు....ఆక్వా రైతాంగాన్ని ఆదుకుంటాం

### రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేయండి...సబ్ స్టేషన్ శంఖుస్థాపన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** సోలార్ పవర్ వినియోగంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా మారుస్తామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. సోమవారం ఆమె ఇందుకూరు మండలలోని కుడితి పాళెం గ్రామంలో ఆమె 2 కోట్ల 77 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/ 11 %ఎజ% విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 90 కోట్లు వెచ్చించి కొత్తగా త్రీ ఫేస్ పవర్ లైన్స్, 33 %ఎజ% లైన్స్, అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాట్లు లాంటి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. కోవూరు నియోజకవర్గానికి రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. కుడితి పాళెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం వెనుక ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవతో లోవోల్టేజ్ కారణంగా మోటార్లు కా సహకరించాలని పిలుపునిచ్చారు. "ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి" పథకంలో భాగంగా ఎస్సి, ఎస్టీలకు సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇస్తుంద న్నారు. సోలార్ విద్యుత్తు ప్రోత్సాహకాల్లో భాగంగా బిసిలకు కేంద్ర ప్రభుత్వం యిచ్చే 60 వేల సబ్సిడీతో పాటు రాష్ట్రం మరో ఇరవై వేలు ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు యిచ్చే సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని ప్రజలు సోలార్ విద్యుత్ వినియోగం వైపు మొగ్గు చూపాలన్నారు.



సోలార్ పవర్ వినియోగంపై గ్రామాలలో చదువుకున్న యువత పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. కోవూరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖ అధికారుల పనితీరు పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సంతృప్తి వ్యక్తం చేసారు. పదిహేనేళ్లగా విద్యుత్ సదుపాయం లేని గుమ్మళ్ళదిబ్బలో వందకు పైగా స్తంబాలు వేసి యుద్ధప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్స్ యిచ్చిన ట్రాన్స్కో సిబ్బందిని ఆమె అభినందించారు. రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రాన్స్కో ఎస్ ఇ విజయన్, డి ఇ రమేష్ చౌదరి, ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మల్లికార్జున, చెంచుకిషోర్ యాదవ్, స్థానిక నాయకులు అప్పాని శ్రీనివాసులు,పి ఎల్ రావు, ఇంతియాజ్ జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మురళి నగర్‌లో
# అక్రమ నిర్మాణాలు..!

**అక్రమ నిర్మాణాలు వెనుక టీపివో హస్తం..?**


**విశాఖపట్నం/మురళినగర్ ఏప్రిల్ 07సూర్య న్యూస్:** జీవీఎంసీ,జోన్5, సచివాలయం సంఖ్య 291,మురళి నగర్ 51 వ వార్డులో అనాధికారక అక్రమ నిర్మాణం జరిగింది. ఈ



నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికా రుల నుండి అదనపు అంతస్తుకు ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణం కొనసాగించారు. ఈ నిర్మాణం వేనుక ఒక రాజకీయ నాయకుడు హస్తం ఉన్నట్లు సమాచారం నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు వెనుకంజ చేస్తున్నారని స్థానిక ఆరోపిస్తున్నారు ఇటువంటి అనాధికారిక నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతుందన్న విషయం ప్రభుత్వ ఉద్యోగులైన టౌన్ ప్లానింగ్ వారికి తెలిసి కూడా అనాధికారిక నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు అంటే భారీగా ముడుపులు పుచ్చుకునే ఈ తతంగమంతా నడుపుతున్నారని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ ఇన్చార్జిగా ఉన్న కలెక్టర్ చర్యలు తీసుకొని సహకరించిన అధికారుల శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ డిమాండ్ చేస్తున్నారు.

## వైసీపీ నాయకులు చిల్లర...
# రాజకీయాలు మానుకోవాలి

**ఆలూరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు సోమవారం జనసేన పార్టీ ఐ.టి కోఆర్డినేటర్ బోయ రంజిత్



కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బోయ రంజిత్ కుమార్ మాట్లాడుతూ. తెర్నేకల్ గ్రామంలో కరెంట్ షాక్ తో ప్రతాప్ మరణించడానికి కూటమి ప్రభుత్వానికి సంబంధం ఉండనటం సరికాదని, తమ నాయకుడు వెంకప్ప ఆపదలో ఉన్న ప్రతాప్ కుటుంబానికి రూ : 150000 ఆర్థికసహాయం అందజేశారని. వైసీపీ నాయకులూ దొంగచాటున సంపాదించినా డబ్బులతో రాజకీయాలు చేస్తున్నారని. తమ నాయకుడు వెంకప్ప ప్రముఖ కంపినలో పనిచేస్తూ , ఉద్యోగం ద్వారా సంపాదించినా డబ్బులతో నిబద్ధతకలిగిన రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడని అన్నారు. ఇప్పటిన వైసీపీ నాయకులూ శవరాజకీయాలు మానుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలం నాయకులు చత్రపతి, మున్నా, సన, యశోద, రంగస్వామి పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శోభ యాత్రకు మండలం నుండి
# పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ

**దేవరపల్లిఏప్రియల్ 07సూర్య న్యూస్** మండలం నుండి రాజమహేంద్రవరంలో నిర్వహించి శ్రీరామ నవమి శోభాయాత్ర కు మండలం నుండి పెద్ద ఎత్తున ఆల్



ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కి హాజరైనారు ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరామ నవమి శోభాయాత్రకి ఎంతో ఉత్సాహంతో అందరూ హాజరై అడుగడుగున జైశ్రీరామ్ అంటూ నినాదాలు ఇస్తూ శోభాయాత్ర నిర్వహించినారు మరియు అందరూ సమిష్టి కృషితో ఈ కార్యక్రమం నిర్వహించినమని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కరుటూరి పానయ్య, నున్న శివరామకృష్ణ, ఈదుపుగంటి సూర్య ప్రకాష్ రావు, అడబాల శీను, మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆధ్యాత్మిక సమాజాలు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు.

## శ్రీనివాసులకు క్యాన్సర్ వ్యాధి వైద్య కోసం
## 5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన
# తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి


**వేంపల్లి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** పట్టణంలో సంగం వీధికి చెందిన శ్రీనివాసులు క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న, వైద్య నిమిత్తం కోసం ఐదు లక్షల రూపాయలు



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును వారికి కుటుంబనికి అందజేసిన ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడంతో లబ్ధిదారు కుటుంబం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జీవి రమణ, మైసరా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి భాస్కర్ రెడ్డి జయచంద్ర రెడ్డి, శివ భాను కిరణ్, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ


**చింతలపూడి ఏప్రిల్ 97 సూర్య న్యూస్ :** మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ (ప్రమాద భీమా) కార్డులను చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 2, సంవత్సరాలకు కలిపి 100 రూ.చెల్లిస్తే 5, లక్షల ప్రమాదబీమాను జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వర్తింప చేయడంతో,టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ చొరవతో చింతలపూడి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపించారని,భీమ్ విషయంలో వారి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తామని బోడా నాగభూషణం అన్నారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ



అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ100 రూ.చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో 2,లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని 5, లక్షలకు పెంచారనీ,అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు 10, వేలు అందించనున్నామని, దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చింతలపూడి టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, కార్యదర్శి బోడ సాగర్, మాజీ వార్డ్ మెంబర్ పోతురెడ్డిపల్లి జయరాజు, పడమటి సుబ్బారావు,పీక నాగేంద్ర, సురేంద్ర, పాత చింతలపూడి గ్రామ ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కోదండ రాముని రాతోత్సవం

**చిలమత్తూరు ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కోడూరు గ్రామం, తోపు లో సోమవారం కోదండ రామస్వామి రథోత్సవం అతిరత మహారతుల భక్తులు సమక్షంలో






అంగరంగ వైబోవంగా జరిగింది, ఈ రాథోత్సవం కు ముఖ్య అతిథులు గా హిందూపురం ఏం. పి. పార్థసారధి అనంతపురం ఎం. పి అంభికా లక్ష్మి నారాయణ హిందూపురం శాసనసభ్యులు సహాయకార్యదర్శి వీరయ్య ,ముందుగా స్వామి వారి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు, అనంతరం బ్రాహ్మణులు ఇచ్చే తీర్ధ ప్రసాదలను స్వీకరించి రథం ను స్థానిక ఎస్. ఐ, మునీర్ అహమ్మద్ సమక్షంలోరథం పై సీత సమేత రాములా వారిని ఊరేగించరు, ఈ కార్యక్రమం లో దేమకేతేపల్లి అంజినప్ప, మున్సిపల్ చైరపర్సన్ డి.ఇ రమేష్,మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్. సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ అన్న వాల్మీకి బి. సి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనల్లి ఆనంద్, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ,సీనియర్ లీడర్ నాగరాజు,కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ , కొడికొండ బాలాజీ, తిప్పారెడ్డి, అంగన్వాడీ ప్రదాన కార్యదర్శి వెంకటలక్ష్మి, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి,నందీశప్ప,మంగేష్, అశ్వర్థప్ప,మండల సమాఖ్య సెక్రటరీ అంజమ్మ, మాజీ సర్పంచ్ చెన్నమ, కోడూరు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు.

## రైతుల పండించిన బ్యాడిగి మరియు రెడ్ మిర్చికి ప్రభుత్వం...
# గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

**: రైతు రక్షణ వేదిక అధ్యక్షులు, బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి**

**రాయదుర్గం ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి పంటలు పెట్టి గిట్టుబాటు ధరలు లేక రైతన్నలు లబోదిబోమంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం




గిట్టుబాటు ధరలు కల్పించి తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని బీసీవై పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బొమ్మనహల్ మండలంలో ఎంతోమంది రైతన్నలు లక్షలు వెచ్చించి పంటలు పెట్టి చేతికందాక అమ్ముకునేందుకు వెళితే కనీసం గిట్టుబాటు ధర కూడా దక్కడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కరువు ప్రాంతమైన మన రాయదుర్గం నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి రైతన్నలకు అండగా నిలవాలని కోరారు. గతంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించేలా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వమే రైతుల వద్ద నుండి 11600 రూపాయలకు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన ప్రతాప్ కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



**దేవనకొండ ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో గిరిపోగు ప్రతాప్ విద్యుత్ షాక్ తో గత నెల 28 వ తేదీన మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు 2009-2010 సంవత్సర పదవ తరగతి చదువుకున్న మిత్రులు 47,000/- (నలభై ఏడు వేల రూపాయలు) ఆర్థిక సాయం అందించి మిత్రుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇకపై కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలను చేయడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిపోగు ప్రతాప్ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం
# ఢీ కొని వ్యక్తికి గాయాలు

**చౌడేపల్లి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల సచివాలయం సమీపంలో రాత్రి జరిగిన ప్రమాదం లో వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుని కథనం మేరకు రాత్రి సుమారు 8 గంటల సమయం లో జంగాలపల్లి బస్టాంప్ నుండి ఇంటికి



నడుచుకొని వెళ్తున్న కుల్లాయి వెంకటరమణ ను చౌడేపల్లి నుండి పలమనేరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం వెంకనుండి బలంగా డీ కొట్టినది, ఈ ప్రమాదం లో వెంకటరమణ కూడికాలు పాదం పైన పిక్క వద్ద వేమూక పూర్తిగా విరిగినది, వెంకటరమణ గట్టిగా అరవగా గ్రమస్థులు వచ్చి అతడిని 108 లో చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తలరించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి కుడి కాలు విరిగినదని చెప్పారు. రెండురోజులు చేకిత్స అందించి వీలైతే తిరుపతి కి పంపిస్తామని తెలియజేశారు. ఈ ప్రమాదం పై వెంకటరమణ కుమార్తె ఉత్తరాది గీత ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్సై నాగేశ్వరావు తెలిపారు.

## రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అభాగ్యులకు
# అన్నదాన కార్యక్రమం : కన్నా వెంకటేష్

**ధర్మవరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్సరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు కన్నా వెంకటేష్ ,మాట్లాడుతూ అన్నదానము రక్తదానం





చేయాలనుకున్నవాళ్లు 9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, పోలా శ్రీనివాసులు, కన్నా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవితం -ఆశాజనక భవిష్యత్

**చౌడేపల్లి ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమైన ప్రారంభం -ఆశాజానక భవిష్యత్ అని అన్నారు. ఆ తరువాత పట్టణం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సరైన వయసులో వివాహం సంతోషానికి నిలయమని, ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డకు ఆరోగ్యం, ఆనందం అని, ఆడబిడ్డకు ఇరవై ఒకటి, మగ బిడ్డకు 25 వివాహ వయసు అని,నినాదాలతో ర్యాలీ చేసారు. ఈ కార్యక్రమం లో పి. హెచ్. యన్. కృష్ణవేణమ్మ, సూపర్ వైజర్ బహూవుద్దీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# రాంపురం గ్రామంలో టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

**తుగ్గలి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** తుగ్గలి మండల పరిధిలోని రాంపురం గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యామ్ బాబు ఆదేశాల మేరకు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు పి.వెంకట రాముడు చౌదరి ఆద్వర్యంలో రాంపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంపురం గ్రామ టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువతి యువకులు ఎవ్వరూ కూడా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో పార్టీ కోసం పనిచేసిన టీడీపీ కుటుంబ సభ్యులు బాగుకోసం పార్టీ



సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.పార్టీ సభ్యత్వం పొందిన ఎవరైన కుటుంబాలలో ప్రమాదవశాత్తు మరనించినా, సాదారణ మరణాలు సంభవించినా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయలను,సాదారణ మరణాలు సంభవించినా వారికి 2 లక్షల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ లింగప్ప చౌదరి,మచ్చ మద్దిలేటి చౌదరి, శ్రీనివాసులు, మల్లయ్య, రఫీ, రామాంజీ నేయులు, ఈశ్వరయ్య, లక్ష్మీ నారాయణ మరియు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లపై...

# ఎమ్మెల్యే బండారు పరిశీలన

**ఆత్రేయపురం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** 7 తారీఖు మొదలు 13వ తారీకు వరకు జరగబోయే వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను కొత్తపేట ఎమ్మెల్యే





బండారు సత్యానందరావు పరిశీలించారు. ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ మురళీ మోహన్ తో కలసి ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ను ఆలయ పరిసర ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆలయ అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్వామి రథం లాగేటప్పుడు భక్తుల పట్ల అధికారుల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు( గబ్బర్ సింగ్ ), కాయల జగన్నాధం,ఏపుగంటి రాంబాబు, ఏపుగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై దాడులు

**11 మంది పేకాటరాయుళ్ల పై కేసు నమోదు**

**19,440 రూ నగదు,మూడు బైకులు స్వాధీనం: జొన్నగిరి ఎస్సై మల్లికార్జున**


**తుగ్గలి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 11 మంది పైన కేసు నమోదు చేసినట్లు



జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆదివారం రోజున వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు చెన్నంపల్లి గ్రామ సమీపంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఇద్దరు పారిపోయిన వ్యక్తులతో సహా 11 మంది పై కేసు నమోదు చేసి,52 పేక ముక్కలను,19,440 రూపాయల నగదును,మూడు బైకులను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలియజేశారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ పేకాట స్థావరాల దాడులలో పాల్గొన్న ఎస్సై మల్లికార్జున ను,జొన్నగిరి పోలీస్ సిబ్బందిని పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య, పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్ లు అభినందించారు.

## ఘనంగా శ్రీ సుంకులాపరమేశ్వరి, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలు

**తుగ్గలి ఏప్రిల్ 07సూర్య న్యూస్** మండల కేంద్రమైన తుగ్గలిలో ఆదివారం రోజున శ్రీ సుంకలాపరమేశ్వరి,వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలను సోమవారం రోజున గ్రామ



ప్రజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తుగ్గలిలో గల ఎస్సీ కాలనీ యందు సుంకులమ్మ ఆలయాన్ని ఆధునికరించి నూతనంగా సుంకలా పరమేశ్వరి విగ్రహాన్ని వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించి గ్రామ ప్రజలు,పెద్దల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు.అదే విధంగా తుగ్గలిలోని గ్రామ విఆర్ఓ కార్యాలయం ఎదురుగా గ్రామ వాల్మీకిల ఐక్యతతో సోమవారం రోజున గ్రామ పెద్దలు మరియు ప్రజల సహకారంతో వేదపండితుల మంత్రోచ్ఛారణతో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఆదివారం రోజున శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల రథోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సుంకులాపరమేశ్వరి దేవి,వాల్మీకి మహర్షి విగ్రహాలను గ్రామ ప్రధాన రహదారులలో ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.విగ్రహాల ప్రతిష్ట అనతరం టీడీపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర కుటుంబ సభ్యులు,తుగ్గలి వైసిపి నాయకులు మోహన్ రెడ్డి,నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులిశేఖర్,తుగ్గలి మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్ లు ప్రత్యేక పూజలను నిర్వహించారు.అదే విధంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,వాల్మీకి సోదరులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం

# నావంతు కృషి చేస్తా..

**వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలి ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం సూర్య ఘర్ ఎం యు ఎఫ్ టీ బిజ్లీ యోజన పథకం మరియు యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి,ఉద్యోగ అవకాశాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**తిరుపతి ఏప్రిల్ 07సూర్య న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలో విశిష్ట వక్త, నిపుణుడిగా డాక్టర్ అయేషాను, మేడిగో హాస్పిటల్, తిరుపతి, ఆహ్వానించారు మరియు పునరుత్పత్తి ఆరోగ్యంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఎన్ఎస్ఎస్ బ్యూరో, తిరుపతి వే ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. పునరుత్పత్తి ఆరోగ్యంతో సహా సామాజిక సమస్యలపై అవగాహనను ప్రోత్సహించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న వే ఫౌండేషన్ కు చెందిన ప్రఖ్యాత సామాజిక కార్యకర్త డాక్టర్ పి. అంకయ్య ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. పునరుత్పత్తి ఆరోగ్యం, విద్య మరియు మహిళల శ్రేయస్సుపై దాని ప్రభావం యొక్క అత్యవసర అవసరాన్ని చర్చించడం అవసరమని వివరించారు. డాక్టర్ ఆయేషా పునరుత్పత్తి ఆరోగ్యానికి సమగ్ర విధానం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు, విద్య యొక్క పాత్ర, ఆరోగ్య సంరక్షణకు మరియు సమాజ మద్దతు, టీకా మరియు స్త్రీ మరియు పురుషులలో వివిధ రకాల క్యాన్సర్లు గురించి కూడా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్.ఐ. వి. లలిత కుమారి వంటి ముఖ్య వక్తలు పాల్గొన్నారు. పునరుత్పత్తి ఆరోగ్యం గురించి




అవగాహనను పెంచడంలో సమాజ ప్రమేయం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. సాంఘిక పనుల విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్.ఐ.వి లలిత కుమారి. అణగారిన వర్గాలను, ముఖ్యంగా మహిళలు, యువతులను చేరుకోవడంలో సామాజిక సేవా కార్యక్రమాలు ఎలా కీలక పాత్ర పోషిస్తాయో వారి శ్రేయస్సు కోసం వారికి సరైన సమాచారం, వనరులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె నొక్కి చెప్పారు. జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ పి. విజయలక్ష్మి కూడా సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా పునరుత్పత్తి ఆరోగ్య సమస్యల గురించి అవగాహన పెంచడంలో మీడియా మరియు కమ్యూనికేషన్ యొక్క శక్తిని ఆమె నొక్కిచెప్పారు మరియు ప్రాజెక్ట్ సర్వే ఆధారంగా 500 మంది మహిళలలో రక్తహీనత గురించి మరియు భారతదేశంలో ప్రధాన సమస్య అని ఆమె చెప్పారు. 18 యూనిట్లకు చెందిన యన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పద్మ డాక్టర్ రుక్మిణి మరియు డాక్టర్ హేమావతి పునరుత్పత్తి ఆరోగ్య విద్య యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు, అవగాహన కల్పించడంలో విద్యార్థుల పాత్రను నొక్కిచెప్పారు, అపోహలను పరిష్కరించడం మరియు వారి ఆరోగ్యం గురించి సమాచారం తీసుకునే నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తులను శక్తివంతం చేయడం. ఆరోగ్యకరమైన మరియు మరింత సమాచారం తెలిసిన సమాజం కోసం పనిచేయడానికి సమిష్టి నిబద్ధతతో ఈ కార్యక్రమం ముగిసింది.

### మండల వ్యాప్తంగా ఘనంగా జరిగిన

# శ్రీరామనవమి వేడుకలు

**తుగ్గలిపి ఏప్రిల్ 07సూర్య న్యూస్** మండలంలోని పలు గ్రామాలలో ఆదివారము శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.తుగ్గలి,పుణ్యక్షేత్రం




బోడబండ,కడమకుంట్ల,చెన్నంపల్లి, రాంపల్లి, పెండేకల్లు,పెండేకల్లు ఆర్.ఎస్, రాతన కొత్తూరు పలు తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీ సీతారాములకు మాజీ విఆర్ఓ దామోదర్ రెడ్డి కుమారులు రంగారెడ్డి,చిన్నారెడ్డి స్వగృహం సకుటుంబ సమేతంగా మేళతాళాలతో భారీ జన సంద్రోహంలో భారీ ఊరేగింపుగా గ్రామ ప్రజల సమక్షంలో వెళ్లి కలశం తీసుకువచ్చి శ్రీ సీతారాముల స్వాముల వారికి సమర్పించి మొదట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, మాజీ రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మీ దంపతులు సీతారాముల స్వాములకు కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు గ్రామంలోని ప్రజలు వెలాదిగా తరలివచ్చి శ్రీ సీతారాములను దర్శించుకుని పూజా కార్యక్రమాలతో వారి మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల గ్రామ ప్రజలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతులకు

# ప్రభుత్వం ప్రోత్సాహం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహంగా రాష్ట్ర ప్రభుత్వం ల్యాప్ టాప్ లను, సెల్ ఫోన్లను అందచేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 ల్యాప్ టాప్ లను, 2 సెల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను, ఇంటర్మీడియట్ కోర్సు పూర్తి చేసిన విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరుగుతోందని, విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.

### అడవి పంది మాంసంతో

# పట్టుబడిన నిందితులు

**మాంసంతో పట్టుబడిన నిందితులుకోర్టులో హాజరు**

**రుద్రవరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** అడవి పంది మాంసంతో ఇద్దరు నిందితుల ను ఆళ్లగడ్డ కోర్టులో హాజరు పరిచినట్లు రుద్రవరం అటవీరేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సెక్షన్ పరిధిలోని 6. వ తేదీ మధ్యాహ్నం లోతు వంక



సమీపంలో అడవి పంది మాంసముతొ పట్టుబడిన రుద్రవరం గ్రామానికి చెందిన ఇద్దరు ముద్దాయిలు కేశబోయిన సాంబ శివ రావు , కేశబోయిన చిన్న మల్లేష్ లను డిడి పిటినంద్యాల వారి ఆదేశాల మేరకు సబ్ డిపో శ్రీనివాసరెడ్డి , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సూచనలతో 7 న ఆళ్లగడ్డ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడం జరిగింది.ఇందులో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,మూర్తుజా వలి, ఢీ వనిపెంట సెక్షన్ ఆఫీసర్ రామకృష, బీట్ ఆఫీసర్,సురేంద్ర గౌడ్ ప్రొటెక్షన్ వాచర్ సంజీవ పాల్గొన్నారు.

### గజ్జహళ్లి పోతులింగేశ్వర స్వామి రథోత్సవానికి

## ఎమ్మెల్యే విరుపాక్షికి ఆహ్వానం పలికిన గ్రామస్తులు

**హొళగుంద ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో ఈనెల 12వ తేదీన జరగబోయే శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని గ్రామంలోని గ్రామస్తులు మల్లయ్య తదితరులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అలాగే ఎమ్మెల్యే సోదరుడు బుసినే శ్రీరాములను సైతం ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో మండల కో కన్వీనర్ లక్ష్మన్న దస్తగిరి చిట్టి ఖాసింసాబ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ రుణాల దరఖాస్తులను

# పరిశీలించిన అధికారులు

**ఆత్రేయపురం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** సబ్సిడీ రుణాల అప్లికేషన్లను సోమవారం అధికారులు పరిశీలించారు. పేదల వ్యాపార అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ లోన్లు ప్రవేశపెట్టింది. అయితే ఈ లోన్లు పొందడానికి ఎవరైతే ఆన్లైన్ అప్లై చేశారో వారికి మండల కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రామన్ సమక్షంలో కాపు, బి.సి. ఇ.డబ్ల్యు.ఎస్. కార్పోరేషన్ ఋణాలకు సంబందించి




వివిధ గ్రామాలలో దరఖాస్తుదారులను,బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకొనిన వారిలో 426 మంది దరఖాస్తుదారులకు 242 మంది హజరైనారని ఎంపిడిఓ ఎస్.వెంకట రామన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.


### జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు...

# డాక్టర్ మునీర్ జన్మదిన వేడుకలు

**రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి.. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర రాజు**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్** మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని,తద్వారా ప్రాణదాతలు కావాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డి.ఎస్.పి రక్తదాతలకు అభినందనలు తెలిపి, మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని,వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా






నిల్వలు లేవని అన్నారు.జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలువిడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని,ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ,రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత అనుముల మధుసూదన్ రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 08 ఏప్రిల్, 2025

## పార్కులలో బెంచీలను...
# ఏర్పాటు చేయండి

**తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లెపోగు రాజన్న**



**సి.బెలగల్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలో గల పార్కులలో బెంచీలను ఏర్పాటు చేయాలని, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లెపోగు రాజన్న, నేటి సోమవారం కావడంతో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ రంజిత్ భాషకు వినతి పత్రాన్ని అందించారు. వినతి పత్రంలో పోలకల్ గ్రామంలో గల పార్కులలో బెంచీలను ఏర్పాటు చేయాలని,పోలకల్ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,పోలకల్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## వైసీపీ నాయకులు శవ రాజకీయాలు
# మానుకోవాలి

**- జనసేన పార్టీ ఐ.టి కోఆర్డినేటర్ రంజిత్ కుమార్**



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** వైసిపి నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలని జనసేన పార్టీ ఐ.టి కోఆర్డినేటర్ రంజిత్ కుమార్ సూచించారు.సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో కరెంట్ షాక్ తో ప్రమాదవశత్తు ప్రతాప్ అనే వ్యక్తి మరణిస్తే కూటమి ప్రభుత్వం పై నిందలు మోపడం సరి కాదన్నారు.ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ వెంకప్ప గొప్ప మనసుతో స్వంతంగా రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం అందించారన్నారు. అందజేశారు. వైసీపీ నాయకులు దొంగచాటున సంపాదించినా డబ్బులతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. తమ నాయకుడు వెంకప్ప ఉద్యోగం చేస్తూ సంపాదించిన డబ్బులతో నిబద్ధతకలిగిన రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడన్నారు. ఇలాంటి చౌక బారు విమర్శలు మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు చత్రపతి, మున్నా, సన, యశోద, రంగస్వామి పాల్గొన్నారు.

## మాచవరం మేజర్ కు 300 క్యూసెక్కుల నీటిని
# నిరాటంకంగా సరఫరా చేయాలి

**నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

**మాచవరం మేజర్ 6 వ కి.మీ. దగ్గర నీటి విడుదలను పరిశీలించిన సాగునీటి సంఘాల సారథులు**



**విజయవాడ ఏప్రిల్0 7 సూర్య న్యూస్ :** గన్నవరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3 వ జోన్ లోని నూజివీడు బ్రాంచ్ కాలువ కు వారం రోజుల క్రితం నీటి విడుదల చేసిన అనంతరం ఈదర దగ్గర మాచవరం మేజర్ రెగ్యులేటర్ నుండి దిగువ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన నేపథ్యంలో అవి మధ్యాహ్నం మాచవరం మేజర్ 6.00 కి.మీ. ఆగిరిపల్లి మండలం శోభనాపురం చేరుకోగా 6.00 కి.మీ.వంతెన దగ్గర నుండి దిగువకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు (నున్న), వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు (బొద్దనపల్లి) స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులతో కలిసి పరిశీలించారు ఆ సమయంలో 90 క్యూసెక్కులు దిగువకు విడుదల అవటాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడ లోనీ నాగర్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ క్యాంప్ కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పైన నూజివీడు బ్రాంచ్ కాలువ నుంచి తీవ్ర నీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు కేవలం 90 క్యూసెక్కు లు మాత్రమే వస్తున్నాయని ఈ నీటి పరిమాణాన్ని 300 క్యూసెక్కులకు పెంచి ఏప్రిల్ 20 వరకు సాగునీటిని విడుదల చేయాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మాచవరం మేజర్ గుండా సాగర్ జలాలు ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గం శోభనాపురం వరకే వచ్చాయని ఇంకా దివ ప్రాంతంలోని గన్నవరం నియోజకవర్గంలోని గొల్లనపల్లి, కొండపావులూరు, సూరంపల్లి, నున్న నీటి సంఘాల పరిధిలో ఆరుతడి పంటలకు, త్రాగునీటి చెరువులకు ఇవ్వవలసి ఉందని అట్లాగే జక్కంపూడి మేజర్ ద్వారా దిగువ ప్రాంతానికి సాగునీరు ఇవ్వవలసి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు డిశ్చార్జి ని 300 క్యూసెక్కులు పెంచాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ యర్రా వెంకట శ్రీనివాసరావు ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు వై.నవీన్ బాబు, కే.ప్రసన్నకుమార్ ఆయకట్టు ప్రముఖులు నల్లజాల హరిబాబు, నక్కబోయిన బాబురావు, వేటూరి నాగమల్లేశ్వరరావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, నల్లజాల రాజారావు, నక్కబోయిన రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి పండుగ



**హిందూపురం ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలోని కస్తూరిబాయి గాంధీ పాఠశాల సమీపంలో వెలసిన శివాలయం ఆవరణంలో శ్రీరామనవమి పండుగ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయము శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముందు భాగంలో పందిళ్ళు ఏర్పాటు చేసి, పానకము పెసర బ్యాల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు 500 మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు ఈ కార్యక్రమంలో కల్లూరు కృష్ణప్ప, కల్లూరు సర్పంచ్ భర్త ప్రభాకర్, కల్లూరు వెంకటేష్, ( రోశయ్య) కల్లూరు నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పియం వట్టెన్న, బుడ్డన్న వెంకటరమణప్ప తదితరులు పాల్గొన్నారు.

# గాలి పైపులతో గుంజేస్తున్నారు ..!

**అడుగంటుతున్న గన్లేరు నీటిమట్టం...?**

**రాళ్లు రప్పలు బయట పడుతున్న వైనం..!...ఇలాగైతే త్రాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడాల్సిందే.**

**నీటిని కిందకు గుంజుతున్న గాలి పైపులు...నీటి సామర్థ్యం తగ్గడంతో రాళ్లు రప్పలు బయటపడిన వైనం**

**రుద్రవరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ప్రాంతంలో ఉన్న తెలుగుగంగ ప్రధాన కాలువ 22వ బ్లాకు వద్ద కొందరు గన్లేరు రిజర్వాయర్ నుంచి గాలి పైపులను ఏర్పాటు చేసి నీరంతా కిందకు గుంజేస్తున్నారు. దీంతో గన్లేరు రిజర్వాయర్లో నీటి సామర్థ్యం రోజు రోజుకు తగ్గుముఖం పట్టి రిజర్వాయర్ లోని రాళ్లు, రప్పలు బయట పడుతున్నాయి. గన్లేరు రిజర్వాయర్ లోని నీటిని ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ప్రజలకు త్రాగునీరును అందిస్తున్నారు. గతవారం రిజర్వాయర్లు నీటి సామర్థ్యం తగ్గడంతో అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆళ్లగడ్డ ప్రాంత ప్రజలకు రెండు రోజులకు ఒకసారి త్రాగునీటిని అందిస్తున్నారు. రిజర్వాయర్ కు 14 ఇంచి 15 గాలి పైపులను ఏర్పాటుచేసి అక్కడి నుంచి రిజర్వాయర్ లోని నీటిని కిందికి గుంజేయడంతో రాబోయే కొద్ది రోజులకే రిజర్వాయర్లోని నీరంతా తగ్గుముఖం పట్టడం ఖాయమని దీంతో రాబోవు రోజుల్లో తాగేందుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకొని ప్రజలు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.





## అభయాంజనేయ స్వామి గుడిలో
# ప్రత్యేక పూజలు



**యాడికి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** మండలంలోని బుగ్గ రోడ్డులో గల ఆంజనేయ స్వామి కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితుడు ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భజన కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్డీఏ కార్యాలయంలో....
# రూ.5 లక్షల ఎల్ఓసి పత్రం అందజేత

**విజయవాడ ఏప్రిల్ 07 సూర్య న్యూస్** భవానిపురం హెచ్ బీ కాలనీలో నివాసముండే పతంగి ఝాన్సీ కొంతకాలంగా కిడ్నీ మరియు ఊపిరితిత్తుల వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మరింత మెరుగైన వైద్యం చేయాలని వైద్యులు సూచించారు. చికిత్సకు అయ్యే డబ్బు వారి వద్ద లేకపోవడంతో టిడిపి మాజీ కార్పొరేటర్ గుండారపు హరిబాబును సంప్రదించారు. ఆయన భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సోమవారం మంజూరైన రూ 5 లక్షల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని బాధితురాలు తనయుడు శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు.త్వరితగతిన మంజూరుకు సాయం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపాడు.ఎన్డీఏ కూటమి నేతలు దుర్భేసుల హుస్సేన్, అలుగుండ్ల సుబ్బారెడ్డి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశంపార్టీకి గెలుపుకు తలారి సిద్దయ్య చేసిన
# సేవలు మరువలేనివి

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**మృతుడు తలారి సిద్దయ్యకు నివాళులు అర్పించిన ప్రముఖులు**



**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్0 7 సూర్య న్యూస్ :** యర్రావారిపాలెం మండలం ఉస్తికాలపెంట పంచాయతీ దేవ వాండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు తల్లారి సిద్దయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం ఎమ్మెల్యే పులివర్తి నాని కి స్థానిక నాయకులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని మధ్యాహ్నం స్థానిక నాయకులతో కలసి తల్లారి సిద్దయ్య స్వగ్రామానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కీ.శే లు సిద్దయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**రాయదుర్గం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం దినోత్సవ సందర్భంగా ఈరోజు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఐసీటీసీ విభాగం మరియుమాస్





ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మెర్సీ్న సుధ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మె డికల్ ఆఫీసర్ డాక్టర్ మెర్సీ జ్ఞాన సుధ మాట్లాడుతూ గత దశాబ్దంలో భారతదేశ ఆరోగ్య రంగం ఆయుస్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య మిస్సన్ వంటి కార్యక్రమాలు ద్వారా ఆరోగ్య సేవలను తీసుకువచ్చిందని ఇటీవల కాలంలో ఆయుస్మాన్ భారత్ డిజిటిల్ మిస్సన్ (%ూదీణవీ%) ద్వారా రోగులు ఆరోగ్య సంరక్షణ ద్వారా అనేక మౌలిక సదుపాయాలను అనుసందించడానికి ఏకికృత డిజిటల్ సర్వీస్ లను తీసుకువచ్చిందని తెలిపారు.ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయలుదేరి పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ఇండెంట్ %ణతీ%. మెర్సీ్న సుధ, ఐసీటీసీ కన్సిలర్ కృష్ణమూర్తి %డ% ల్యాబ్ టెక్నిషన్ అల్తాఫ్ పి. యూ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ ,టీబీ ల్యాబ్ టెక్నషియన్ %వీ ఖ +% సురేష్ బాబు ,టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ %దీ% శ్రీకాంత్ నాయక్, కౌన్సిలర్ నాగరాజు మరియు సిబ్బంది ఏఎన్ఎంలు,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది నాగమణి పీర్ ఎడ్యుకేటర్స్ ఆశా వర్కర్లు , వరప్రసాద్, %శ-థీుఎ%,డైలాసిస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ/వార్డు సచివాలయ ద్వారా చేపట్టిన...
# సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హెూం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర చేపట్టిన సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హెూం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని పెండింగ్లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1, 27,813 మంది వర్క్ ఫ్రం హెూం సంబంధించి పెండింగ్లో ఉందన్నారు. బేతంచెర్లలో 10 వేలు, నంద్యాల అర్బన్ లో 11,960 డోన్ లో 7,553 కొలిమిగుండ్లలో 6,981 కోయిలకుంట్లలో 5,684 ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, సిరివెళ్ల, బనగానపల్లి తదితర మండలాలలో 4 వేలకు మించి వర్క్ ఫ్రం హెూం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్ ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్, సిటిజన్స్ కు సంబంధించి 2,832 మంది పెండింగ్లో ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేలా డి ఎల్ డి ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బీసీల సమరభేరిను...

## విజయవంతం చేయండి

**ఆలూరు(రూరల్) ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని బీసీల సమరభేరి



ను నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు జయరాజు తెలిపారు. సోమవారం స్థానిన అంబేద్కర్ కూడలిలో బిసిల సమరబేరి కార్యక్రమం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో 26 జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఏ పార్టీ కూడా రిజర్వేషన్ పాటించేందుకు సుముఖంగా లేవన్నారు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడైన కాన్సిరాం పోరాటం వల్ల బీసీ లకు 27 శాతం రిజర్వేషన్ వచ్చిన విషయాన్ని బిసీలుగుర్తించుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ లకు అత్యధిక స్టానాల్లో ఎమ్మెల్యే సీట్లు ఇవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు రామలింగయ్య,మాజీ జిల్లా అధ్యక్షులు శాంతన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, జిల్లా నాయకులు నాగేశ్ ,ఆలూరు నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు తిప్పన్న, రవి చంద్ర , రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఆశాజనక భవిష్యత్తుకు నాంది

### వైద్యాధికారి డాక్టర్ రమేష్

**రాయదుర్గం ఏప్రిల్ 07 సూర్య న్యూస్** ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తుకు నాంది ఆరోగ్యవంతమైన జీవితంతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని వైద్యాధికారి




డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బం బం స్వామి లేఅవుట్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఆనందానికి ,సంతోషానికి ఆరోగ్యమే కొలమానం అని చెప్పారు .ఎవరి ఆరోగ్య సంరక్షణ వారి చేతుల్లోనే ఉంటుందని కాబట్టి ఆరోగ్యవంతమైన జీవితం సాధించే దిశగా మంచి ఆహార అలవాట్లు, జీవనశైలి పెంపొందించుకోవాలని ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అర్హత గల వైద్యుడినే సంప్రదించాలని చెప్పారు. ఆరోగ్య బోధకుడు కెంచె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణ కోసం ప్రభుత్వము పట్టణంలోని బీటీపీ లేఅవుట్ భంభం స్వామిలేఅవుట్ గౌడ లేఅవుట్ లలో పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిందని అక్కడ రక్త పరీక్షలు, మాత్రలు ఉచితంగా అందిస్తారని ఎంబీబీఎస్ చదివిన డాక్టర్ ఉంటారని వారి సేవలు వినియోగించుకోవాలని నకిలీ వైద్యుల జోలికి వెళ్లి ప్రాణాలు కొని తెచ్చుకోవద్దని చెప్పారు. దీర్ఘకాల రోగాలకు సీరియస్ కేసులను పట్నంలోని ఏరియా హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్ రాజ్ ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

### 18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డ్లలు

## అందుబాటులో తీసుకురావాలి

### : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ ) ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** రానున్న వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని 18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డ్లలో







అందుబాటులోకి తీసుకుని రావాలని, అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్న గ్రామాల పరిధి లో మౌలిక సదుపాయాలు, రహదారుల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో చేపట్టనున్న నిర్మాణాలకు సంబంధించి అవసరమైన ఇసుక స్టాక్ యార్డులలో అందుబాటులో ఉండేలా తగిన ప్రదేశాలను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజక వర్గాల పరిధిలో అందుకు అనువైన ప్రదేశం గుర్తించడం, ప్రతిపదన అందచేయాలని ఆర్డీవోలను కు సూచించారు. గృహ నిర్మాణాలు చేపట్టిన లే అవుట్ లలో స్టాక్ యార్డు లను ఏర్పాటు చేసేందుకు చర్యలను తీసుకోవాల్సిన అంశంపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఆయా స్టాక్ పాయింట్లు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండడం, తగిన నిఘా వ్యవస్థ పర్యవేక్షణ కోసం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్వరలో సెమి మెకానైజ్డ్ కింద పర్యావరణ అనుమతులు పొందిన 10 సాండ్ రిచెస్ లు ద్వారా 57,82,950 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి రానున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఇతర జిల్లాలకు కేటాయించిన కాటవరం , సింగవరం, కుమార దేవరం, తాడిపూడి, పెండ్యాల ఇసుక ర్యాంపులు పశ్చిమ గోదావరి, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు జిల్లాలకు సంబంధించిన డి ఎల్ ఎస్ సి ఆధ్వర్యంలోనే నిర్వహణా, పర్యవేక్షణ పై కమిటీ సభ్యులు అంగీకారం తెలియ జేయడం జరిగింది. నిబంధనల వల్ల గింజి ఇసుక రవాణా చేపడుతున్న వాటిపై రవాణా శాఖ ఆధ్వర్యంలో కలిగి లను కొనసాగించి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. రమణా శాఖ ద్వారా చేపడుతున్న తనిఖీలు వలన కొంత అదుపులోకి రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఖనిజ ఆదాయ లక్ష్యం మరియు సాధన లక్ష్యం- 380.3 కోట్లు సాధన-390 కోట్లు శాతం-102.55% సాధించినట్లు జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ కెనరాముడు అదనపు ఎస్పీ మురళీకృష్ణ, ఆర్డీవోలు కృష్ణ నాయక్ రాణి సుస్మిత, ఆర్డబ్ల్యూఎస్ఎస్ బీవీగిరి, జిల్లా భూగర్భజన శాఖ అధికారి వై శ్రీనివాస్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఇరిగేషన్ డి ఈ ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది రైతులకు డి నోటిఫై పత్రాల పంపిణీ

### దీర్ఘకాల అపరిస్కృత భూ సమస్యలకు పరిష్కారం..జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 16 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి16 మంది రైతులకు డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 %ూ%1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 16 మందికి కలెక్టర్ డి నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో బండిఆత్మకూరు మండలం, బి.కోడూరు గ్రామ నివాసి బి.రామకృష్ణారెడ్డి, %ం/శీ%. ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు. 13/1సి/2ఎలో 0.07 ఎకరాలు, బండిఆత్మకూరు మండలం, ఎర్రగుంట్ల గ్రామ నివాసి మహేంద్రనాథ్ రెడ్డి, %ం/శీ%.వెంకటసుబ్బారెడ్డి, సర్వే నంబరు.159/1లో 0.30 ఎకరాలు, మిద్దూరు మండలం, నాగలూటి గ్రామ నివాసి బి.వెంకటరమణరెడ్డి, %ం/శీ%. తిరుపాల్ రెడ్డి, సర్వే






నంబరు.163లో 4.08ఎకరాలు, మిద్దూరు మండలం, దేవనూరు గ్రామ నివాసి జంగం సరస్వతి, %ష/శీ%.నాగ రాజేశ్వరయ్య, సర్వే నంబరు.513/ఎ1లో 3.05 ఎకరాలు, పాములపాడు మండలం, మిట్టకందాల గ్రామ నివాసి ఎ.విజయసింహారెడ్డి, %ం/శీ%.చెన్నారెడ్డి, సర్వే నంబరు.215లో 9.96 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి చెన్నారెడ్డి గారి నాగిరెడ్డి , %ం/శీ%.శేషిరెడ్డి, సర్వే నంబరు.95/ఎ2లో 5.20 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి సిరిగిరి చంద్రశేఖర్, %ం/శీ%.శంకరయ్య, సర్వే నంబరు.496/ఎలో 3.75 ఎకరాలు, పాములపాడు మండలం, పాములపాడు గ్రామ నివాసి ఎ.హరిసర్వోతమ్మ రావు, %ం/శీ%.నాగ భూషణ్ రావు, సర్వే నంబరు.319/%ు%1 లో 3.17 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి కె.జనార్దన్, %ం/శీ%. కె.నారాయణ, సర్వే నంబరు.81/ఎ1లో 3.55 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి బంగారు కృష్ణవేణి, %ష/శీ%.హరిప్రసాద్ రెడ్డి, సర్వే నంబరు.81/ఎ2లో 3.13 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి ఎస్.వామ సముద్రం, %ం/శీ%.రామకృష్ణ, సర్వే నంబరు.244డిలో 1.46 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.తులసి, %ష/శీ%.శ్రీధర్, సర్వే నంబరు.244డిలో 4.02 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.మల్లిక, %ణ/శీ%.ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు.244డిలో 1.27 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి వి.లక్ష్మీ దేవమ్మ %ష/శీ%.రామకృష్ణ రెడ్డి, సర్వే నంబరు.244డిలో 1.30 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, 80-బన్నూరు గ్రామ నివాసి భాస్కర రాముడు సర్వే నంబరు.484ఎలో 0.37 ఎకరాలు, 484బిలో 1.27 ఎకరాలు, రుద్రవరం మండలం, పేరూరు గ్రామ నివాసి శీలం భాస్కర్ రెడ్డి, %ం/శీ%. పెద్దసంజీవ, సర్వే నంబరు.166లో 0.75 ఎకరాలకు డి నోటిఫై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

### టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను అభినందించిన

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్లో జరిగిన జాతీయ టెన్నిస్ క్రీడలలో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించిన ఇండియన్ డెఫ్



టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినం దించారు. జాతీయ టెన్నిస్ మహిళల సింగిల్స్, మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అభినందించి సన్మానం చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ జఫ్రీన్ మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్లో జరిగిన జాతీయ క్రీడలలో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారని, అదే విధంగా నంద్యాలకు చెందిన సాయి చందన్తో కలిసి మిక్స్డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందించాల్సిన విషయమన్నారు... తద్వారా 2025 నవంబర్ నెలలో జపాన్లో జరగనున్న బధిరుల ఒలింపిక్స్లో పాల్గొనడానికి ఆమె అర్హత సాధించారని, భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకటనారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### టీచరమ్మకు ఉపాధి కల్పించిన

## ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ ఏప్రిల్ 07 సూర్య న్యూస్** ఇస్లాంపేట మౌలానా ఆజాద్ హైస్కూల్ లోని టీచర్ షేక్ నూర్జహాన్ కు సుజనా ఫౌండేషన్ ప్రతినెల పదివేల రూపాయల జీతం



అందిస్తున్నారు. గతంలో బాపనయ్య స్కూల్లో పనిచేసి అనివార్య కారణాల వలన ఉపాధి కోల్పోయిన టీచర్ నూర్జహాన్ జీవనోపాధి కష్టం అవుతుండటంతో డీఎస్సీ అర్హత ఉన్న తనకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే సుజనా చౌదరిని కోరారు. మౌలానా ఆజాద్ హైస్కూల్ లో ఉర్దూ మీడియం విద్యార్థులకు సేవలందించాలని సుజనా చౌదరి సూచించడంతో పాఠశాలలో ఉర్దూ టీచర్ గా తమ సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా సుజనా ఫౌండేషన్ వారు ప్రతి నెల రూ 10,000 వేల జీతాన్ని కూడా ఇస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను అధ్యాపకురాలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి టీచర్ నూర్జహాన్ సోషల్ మీడియా వేదికగా ధన్యవాదములు తెలియజేశారు.

### నిబంధనలకు విరుద్ధంగా

## నడుస్తున్న వైన్ షాప్స్

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్07 సూర్య న్యూస్ :** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం లో వైన్ షాప్స్ నిబంధనలు పాటించడం లేదని ప్రజలు అంటున్నారు. అనుమతులు లేకుండా




సిట్టింగ్ రూమ్స్ ఏర్పాటు చేసి బహిరంగ ప్రదేశాల్లో తాగడంతోపాటు విచ్చలవిడి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జూపూడి వైన్ షాప్ వద్ద అతిగా మద్యం తాగినందువల్లే కిలేశపురంకు చెందిన నాగరాజు. సోమవారం మృతి చెందాడని అంటూ పోలీసుల ఉదాసినత పై జూపూడి, లంక గ్రామస్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు కోసం,పశు పోషణ నిమిత్తం నిత్యం అటువైపు వెళ్తున్న మహిళలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారి నుంచి ఎప్పుడు ఏమి జరుగుతోందో తెలియక బయపడుతున్నట్లు సమాచారం. పోలీసుల నిఘా ఉంచి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### రాముల వారి కళ్యాణంలో అపచారం చేసినందుకు

## క్షమించండి - ఎమ్మెల్యే విరుపాక్షి

### దయచేసి రాజకీయం చేయొద్దని మనవి

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా తన సొంత గ్రామమైన చిప్పగిరిలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కల్యాణ





మహోత్సవంలో తాను సామాన్య భక్తుడుగా పాల్గొన్నానని అలాంటి సందర్భంలో కళ్యాణ సమయంలో సీతమ్మ వారికి వేద బ్రాహ్మణులు తనతో తాళిని మెడలో వేయించారని ఆ విషయం తనకు తెలియకుండానే జరిగిందని దాన్ని కొందరు రాజకీయంగా చేస్తూ భగవంతుడు కార్యక్రమంలో జరిగిన వాటిని కూడా రాజకీయం చేయటం వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నానని అన్నారు. అయితే తాను మాత్రం అక్కడ సామాన్య భక్తుడిగా పాల్గొంటే బ్రాహ్మణుడు తన చేతి ద్వారా సీతమ్మ మెడలో తాళిని వేయించారని అది కాస్త కొందరు స్వార్థ రాజకీయాలకు వాడుకుంటూ అప ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసమని అన్నారు. అయితే తాను మాత్రం జరిగిన సంఘటనకు క్షమాపణలు కోరుకుంటున్నానని, ఇకపై దాన్ని స్వార్థ రాజకీయాలకు ఉపయోగించరాదని అన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ఏప్రిల్ 07సూర్య న్యూస్ :** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..రీఓపెన్ కేసులు 104 ఉన్నాయని, వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదేపదే అర్జీదారులు సమస్యల పరిష్కారం కోసం తిరగకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలు ఉంటే, ఆ విషయాన్ని స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియచేయాలని సూచించారు..సిఎంఓ గ్రీవెన్స్ లను ఆయా శాఖల జిల్లా అధికారులు సీరియస్ గా





తీసుకుని పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కారం అయిన అర్జీలను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పిటీషన్లకు సత్వరమే చట్ట పరిధిలో
# పరిష్కారం చూపండి

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**

**జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 80 పిటీషన్లు**

**అనంతపురం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజీ ఆర్ఎస్ )కు వచ్చిన పిటీషన్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు



## నేడు పుట్టపర్తి నియోజకవర్గంలో...
# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన..

**నల్లమాడ, ఓడి చెరువు, ఆమడగూరు మండల కేంద్రంలో మహిళలకు**

**కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలోని నల్లమాడ లోని ప్రభుత్వ హైస్కూల్ లో మహిళలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కుట్టు శిక్షణా తరగతు లకు ఉదయం 10 గంటలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతారు. అక్కడి నుంచి ఓడి చెరువు మండల కేంద్రంలోని వడ్డి వారిపల్లి వద్ద మహిళా సమైక్య భవనంలో మహిళలకు ఉదయం 11 గంటలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ తరగతులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరవుతారు. అక్కడి నుంచి అదే మండలం రామిరెడ్డి పల్లిలో టీడీపీ కార్యకర్త అంజి కుమారుడు కేశ ఖండన కార్యక్రమానికి హజరవుతారు.అనంతరంఅమడగూరు మండల కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు వ్యవసాయ గోదాము లో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ తరగతులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతారు.దయచేసి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరై ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పీ ఆర్వో సంతోష్ రెడ్డి కోరారు.





## వివాహ వేడుకలలో వైసిపి ఇంచార్జ్ దీపిక

**హిందూపురం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లోని ఆర్.యం.యస్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని 7 వార్డు ముక్కడిపేట వైసిపి ఇంచార్జ్ అయూబ్ భైగ్ సోదరుడి కుమారుడు సల్మాన్ భైగ్ వివాహ వేడుకల్లో హిందూపురం నియోజక వర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి యన్ దీపిక హజరయ్యారు.నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు.అయూబ్ భైగ్ సోదరులు దీపికను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో...
# డిప్యూటీ కలెక్టర్ మృతి



**రాయచోటి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మరణించారు ప్రమాదంలో మరో నలుగురికి గాయలవ్వగా.. ఆసుపత్రికి తరలించారు. పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్ కు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన పుట్టపర్తి మండల పరిధిలోని రాచువారి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు, గ్రామానికి చెందిన నంబూరి ప్రసాద్ 46, గ్రామ సమీపంలో తన పొలంలో, కళింగరి ,దోస పంటలను సాగు చేస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నీటి తడులు అందించడానికి పొలం వద్దకు వెళ్లారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యుత్ నియంత్రికుల వద్దకు వెళ్ళగా, ప్రధాన ఫీజు ఎగిరిపోవడంతో దానిని వేయడానికి ప్రయత్నించారు. అంతలో విద్యుత్తు సరఫరా జరిగి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అంతకుముందుపే తోట వద్దకు తన మిత్రులను రావాలని ఫోన్ ద్వారా సమాచారం చెప్పడంతో, ఈ మేరకు వారు పొలం వద్దకు చేరుకున్నారు. విగత జీవిగా పడి ఉన్న ప్రసాదం చూసి కుటుంబ సభ్యులు గ్రామస్తులకు విషయాన్ని తెలిపారు. ఇదే విషయాన్ని పోలీసులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేశారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ ప్రసాద్ చేరుకొని మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తమై తరలించారు. మృతునికి భార్య చంద్రకళ, కుమార్తెలు హర్షిత తేజస్వినిలు ఉన్నారు. కుటుంబంలోని పెద్దదిక్కు కోల్పోవడంతో మా కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నయీ, పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

## ఆదికవి నన్నయ్యలో యువత ఉన్నత లక్ష్యాలతో...
# దేశాభివృద్ధి సాధ్యం : జె.డి.లక్ష్మీనారాయణ

**తూర్పుగోదావరి/ రాజానగరం ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** తల్లిదండ్రులు మనల్ని చూసి గర్వపడటం, చదువుకున్న విద్యాసంస్థకు ముఖ్య అతిథులుగా రావడం, మన సంతకాలు ఆటోగ్రాఫ్ లుగా మారడం వంటి మూడు లక్ష్యాలు యువత లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇటువంటి ఉన్నత లక్యాలతో దేశాభివృద్ధి సాధ్యపడుతుందని జె.డి.లక్ష్మీనారాయణ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యంలో దేశ నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై ఇంట్రాక్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, జె.డి.లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్. హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రోగ్రామ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యువత ఒక దేశం యొక్క బలం మరియు పురోగతికి మూలస్థంభాలుగా ఉంటారన్నారు.సమాజాలలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో యువకులు గణనీయమైన పాత్ర పోషించారని చరిత్రను గుర్తు చేశారు. భారతదేశంలో యువత నిర్వహించే అనేక మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టులు మన వద్ద ఉన్నాయని, వారి నైపుణ్యాలు మరియు ఉత్సాహం మన దేశ ఆర్థిక వ్యవస్థను పెంచుతాయని తెలిపారు. బలమైన మరియు నైపుణ్యం కలిగిన యువ జనాభా దేశ ఆర్థిక వ్యవస్థను నేరుగా బలపరుస్తుందన్నారు. యువత యొక్క భవిష్యత్తు దృక్పథాలు దేశాన్ని పురోగతి పథంలో నడిపిస్తాయన్నా. శక్తివంతమైన మరియు ప్రగతిశీల దేశాన్ని నిర్మించాలంటే, యువతకు సాధికారత కల్పించడం మరియు అభివృద్ధి యొక్క ప్రతి దశలోనూ వారిని భాగస్వామ్యం చేయడం అవసరమన్నారు. జె.డి.లక్ష్మీనారాయణ మాట్లా డుతూ తన సోదరి ప్రసన్నశ్రీ ని వీసీగా కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం ద్వారా రాజమహేంద్రవరం ఔనత్యం పెరగాలన్నారు. యువత నాడు దేశం కోసం ప్రాణత్యాగాలు చేయడం ద్వారా నేడు స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తున్నామన్నారు.




ప్రపంచంలో యువత తీసుకున్న నిర్ణయాలు, కృషి ఫలితంగా ప్రపంచంలోని జపాన్ వంటి దేశాలు అభివృద్ధి చేందాయన్నారు. యువత అంటే వయస్సుతో సంబంధం లేదని మన మనసుకు సంబంధించిన అంశం అని గుర్తు చేశారు. కానీ నేటి యువత మొబైల్ ఫోన్స్ తో బిజీగా ఉన్నారని, రీల్స్, షాట్స్ చూస్తూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు. సెల్ ను మనం కంట్రోల్ చేస్తున్నామా, మనల్ని సెల్ కంట్రోల్ చేస్తుందా అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. యువత మద్యం, మాధకద్రవ్యాలకు బానిసలవుతున్నారని, మద్యం నాన్న రక్తం, ధూమపానం అమ్మ ఊపిరి తాగుతున్నాం అని గుర్తు చేసుకోవాన్నారు. మన స్నేహితులు మంచి వారై ఉండాలని, తద్వారా మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్నారు. 40 శాతం బ్రేయిన్ జరిగిపోయిన వాటి కోసం, 40 శాతం బ్రేయిన్ జరగబోయే వాటి కోసం, 8 శాతం బ్రేయిన్ అనవసరమైన విషయాల కోసం, 8 శాతం బ్రేయిన్ నావల్ల కాదు నేను చేయలేను నేను తక్కువ వాడిని అనే ఆలోచనలతో ఉంటుందని, కేవలం 4 శాతం బ్రేయిన్ మాత్రమే సద్వినియోగం చేసుకుంటున్నారని తెలియజేశారు. ఎలన్మస్క్ లాగా అనేక విషయాలపై పరిజ్ఞానం పెంచుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకుంటామ న్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని గ్రంథాలయం, మైదానం రెండు దేవాలయాలని వీటని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రోజు నాలుగు రకాల శిక్షణలను తీసుకోవాలని శరీరానికి శిక్షణ, మనసుకి శిక్షణ, మాటకు శిక్షణ, ఆలోచన విధానాలకు శిక్షణ ఇవ్వాలన్నారు. సావిత్రబాయ్ పూలే వంటి మహనీయురాలి కృషి ఫలితంగా మహిళలు విద్యను అభ్యసిస్తున్నారని, మహనీయుల చరిత్రను చదువుకోవాలన్నారు. విశ్వవిద్యాలయం ఖ్యాతిని పెంచే విధంగా సమాచారం బయటకు వెళ్ళాలి కానీ విశ్వవిద్యాలయాన్ని ఔనత్యాన్ని పాడుచేసే విధంగా దుష్ ప్రచారాలు చేయకూడదని చెప్పారు. క్రమశిక్షణ, సమయపాలన, బెంచ్ మార్క్ గా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎదగాలని ఆకాంక్షించారు. అమెరికాలో భారతీయులకు వీసాలు ఆపేసిన భయమెందుకు మన దేశానికి అమెరికా వాళ్ళు రావడానికి వీసాలు కోసం ప్రయత్నించే రోజును యువత తీసుకురావాలన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా యవత్ భారతదేశంలో నెంబర్ వన్ యూనివర్సిటీగా ఎదగాలని ఆకాంక్షించారు. తర్వాత అతిథులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం యూనివర్సిటీ సెమినార్ హాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో జరిగిన సమావేశంలో విశ్వవిద్యాలయ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర అనే అంశంపై లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జనసేన పార్టీ నా సేన కోసం
# నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి /కోరుకొండ ఏప్రిల్ 07సూర్య న్యూస్:** శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన జనసైనికుడు గొల్లకోటి బాలాజీ తండ్రి గొల్లకోటి కృష్ణ ఇటీవల స్వర్గస్తులైన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కోడెల అప్పలరాజు అబ్బాయి కోడెల భాను ఇటీవల స్వర్గస్తులైన అలాగే బొడ్డేటి రాంబాబు తండ్రి బొడ్డేటి ఈశ్వరుడు ఇటీవల స్వర్గస్తులైన అలాగే పెంటకోటి చంద్రరావు భార్య పెంటకోటి రమణమ్మ అలాగే జనసేన పార్టీ నాయకుడు తన్నీరు నరసింహమూర్తి అకాల మరణం వార్త విని వారి కుటుంబం సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కనీస మద్దతు ధరకు...
# రాగులు కొనుగోలు

**జాయింట్ కలెక్టర్ : అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా లో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290/- (అక్షరాలా నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయాలు) మద్దతు ధరను చెల్లించి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడును. రైతు సేవా కేంద్రాల నందు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయబడును. ఈ రబీ సీజన్లో రాగి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి పంటనుఅమ్మదలుచుకున్న రైతులు గ్రామవ్యవసాయసహాయకుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకొనవలెనని తెలియ చేయడమైనది. అంతే కాకుండా ప్రభుత్వం వారు పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు గోనె సంచులు, లోడింగ్ చార్జీలు మరియు రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ ధరకు రాగి పంటను అమ్మి నష్టపోకుండా కనీస మద్దతు ధరను పొంద వలెనని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సోమవారం పై ప్రకటనలో తెలిపారు.

# పనులు నాణ్యంగా చేయండి

**పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాట్ ఫాం పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** పనులు అత్యంత నాణ్యంగా చేపట్టాలని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఆర్టీసీ డిపో దగ్గర రూ.7 లక్షలతో మంజూరైన ప్లాట్ ఫాం పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో పుట్టపర్తి మున్సి పాలిటీ త్రాగు నీటి పరిష్కారానికి 130 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని ,త్వరలో టెండ్లరు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అంతే కాకుండా చిత్రావతి సుందరీకరణ పనులు చేపట్టి అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్థామని అన్నారు. మున్సిపాలిటీకి అండర్ డ్రైనేజీ తీసుకొచ్చి పుట్టపర్తి లో పారిశుధ్య నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డీఈ నరసింహమూర్తి ,టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు , రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్, పుల్లప్ప, సుధాకర్, సామకోటి ఆదినారాయణ, నాగరాజు ,ఉమాపతి, కౌన్సిలర్ లక్ష్మీపతి , శ్రీనివాసులు, ప్రభాకర్, వెంకట రమణమ్మ, రామారావు, కృష్ణ ప్రసాద్, అంబులెన్స్ రమేష్, రాజా ,తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులు ఈ శ్రామ్- పోర్టల్ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి..

**జిల్లా సహాయ కార్మిక కమిషనర్**

**పుట్టపర్తి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:** జిల్లాలో జొమాటో,అమాజాన్,ఫ్లిప్ కార్ట్ బ్లూ డార్ట్,ఈ కార్ట్ మొదలైన వాటిలోపనిచేస్తున్న కార్మికులు తమ సభ్యత్వాన్ని ఈ -శ్రామ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ సూర్య నారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 7 వ తేదీ నుండి ఏప్రిల్ 17వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు మరియు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు జిల్లా వ్యాప్తంగా అన్ని కార్మిక శాఖ కార్యాలయం నందు నిర్వహించబడుతున్నాయని అందువల్ల ఈ సదస్సు లలో ప్లాట్ ఫామ్ కార్మికులు, గిగ్ కార్మికులు సభ్యత్వ నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు ఆదేశానుసారం నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే 91 00825189 సెల్ ఫోన్ కు సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# ఎవరికి ఏ కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటా..

**లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో పల్లెబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల**

**ప్రగతి బాటలో నడిపిస్తున్న జననాయకుడికి అడుగడుగునా జననీరాజనాలు...జనవాణి ద్వారా ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణ**

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 07సూర్య న్యూస్:** లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. గ్రామంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ జనవాణి నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.ఇంటి పన్నుల్లో వ్యత్యాసాలు, సంక్షేమ పథకాల సమస్యలు, రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, %వీ+చీ=జు+వా% పనులు, విద్య, వైద్యం, వ్యవసాయం, డా. బి.ఆర్.అంబెద్కర్ పార్క్ మరమ్మత్తులు, పలు రకాల సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. 10 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతీ ఒక్కరూ కళ్ళారా చూస్తున్నారన్నారు.గ్రామంలో త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



